


# అన్నమయ్య అలమేలుమంగా
# శ్రీ వేంకటేశ్వర శతకం

సంపాదకుడు :
కామిశెట్టి శ్రీనివాసులు

అన్నమయ్య అలమేలుమంగా

# శ్రీ వేంకటేశ్వర శతకం

సంపాదకుడు

కామిశెట్టి శ్రీనివాసులు

ప్రచురణ

అన్నమాచార్య మిషన్ , హైదరాబాదు.

2000

# అన్నమయ్య అలమేలుమంగా
# శ్రీ వేంకటేశ్వర శతకం


| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | కామిశెట్టి శ్రీనివాసులు |
| తొలి ముద్రణ | : | 2000 ప్రతులు |
| ముఖచిత్రకల్పన | : | 'అలమేలుమంగా శ్రీనివాసం '<br>గోలి శివరాం |
| ప్రచురణ | : | అన్నమాచార్య మిషన్, హైదరాబాదు<br>2-2-647, / 103/102, ''సుదర్శన్''<br>సాయిరెసిడెన్సీ, సెంట్రల్ ఎక్సైజ్‌కాలనీ,<br>హైదరాబాదు - 500 013. © 7600842 |
| ముద్రాపకులు | : | శ్రీ ఉదయ్ ప్రింటర్స్<br>వై.యం.సి.ఏ. నారాయణగూడ,<br>హైదరాబాదు - 29. © 7568128. |
| ఆవిష్కరణ | : | నవంబరు 14, 2000 |

# మనవి



'అన్నమయ్య అలమేలుమంగా శ్రీ వేంకటేశ్వర శతకం' మీ ముందున్నది. ఇందులో తిరుచానూరు పద్మావతీ దేవి గురించి 'పద్మ సరోవరమనే' పేరుతో వ్రాసి తి.తి. దేవస్థానాల ద్వారా ప్రకటించిన వ్యాసం కూడా ఉంది. సందర్భశుద్ధిని పాటించి వేదాంత దేశికుల వారి 'శ్రీస్తుతి' శ్రీరంగసూరి రచించిన 'శ్రీలక్ష్మీగద్యం' అన్నమాచార్యుల అలమేలుమంగా సంకీర్తనలు కొన్ని చేర్చినాను.

'శ్రీ వేంకటేశ్వరశతకం' 1947 లో శ్రీ వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు ప్రకటించినారు. దీని ముద్రితప్రతులు లేవు. తర్వాత దీనిని ప్రకటిస్తారనే ఆశ లేకపోయినది. అన్నమాచార్య సారస్వతాన్ని లోకం ఆదరించడానికి ఉన్ముఖమైన తరుణంలో వారి రచనలన్నీ అందివ్వాలనే దాక్షిణ్యంతో అన్నమాచార్యమిషన్ ఈ ప్రచురణకు పూనుకున్నది. శ్రీ వావిళ్లవారి సౌజన్యంతో దీనిని ప్రకటిస్తూ ఆ సారస్వత భగీరథులకు నా కైమోడ్పులందిస్తున్నాను. అమూల్యమైన ఈ రచనలను ''అమూల్యంగ'' అందివ్వాలనే ఉద్దేశ్యం. ఆ ఆశయానికి తమ ఔదార్యంతో ప్రాణంపోసిన వదాన్యులు రాజ్యసభ సభ్యులు, వైస్‌రాయ్ హోటల్ అధినేతలు శ్రీ పి. ప్రభాకరరెడ్డి గారు. వారి ఆర్థిక సహాయంతోనే ఈ గ్రంథాన్ని ముద్రింపగలిగినాము. వారికి, వారి కుటుంబానికి తిరుమల శ్రీనివాసుని అనుగ్రహం కలగాలని ప్రార్థిస్తున్నాను.

డాక్టర్ పి. నారాయణ రెడ్డి గారి సప్తతివత్సర సందర్భంగా ఏర్పాటుచేసే ప్రత్యేక సాహిత్య కార్యక్రమాన్ని నిండు మనస్సుతో హర్షించి ఈ సభా నిర్వహణకు వలసిన ఆర్థిక సహాయాన్ని అందజేసిన రత్నా విద్యా సంస్థల సముదాయం,

హైదరాబాదు వారి సెక్రటరీ, కరస్పాండెంట్ శ్రీ నాగయ్యశెట్టి గారికి వారి సతీమణి శ్రీమతి నాగరత్నానికి హార్దమైన మంగళాశాసనాలు. వారి ఉత్తరోత్తరాభివృద్ధిని సదా కాంక్షిస్తూ భగవంతుడు అలుమేలుమంగపతిని ప్రార్థిస్తున్నాను. వారు స్వయాన నాకు బావగారు, చెల్లెలు.

డాక్టర్ సి. నారాయణరెడ్డిగారి సప్తతివత్సర సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ప్రధాన వ్యక్తి మా అన్నయ్య, సుప్రసిద్ధ న్యాయవాది కె.యస్. జ్వాలా గారు. వారికి డాక్టర్ సి. నారాయణ రెడ్డి గారన్నా వారి కవిత్వమన్నా చాలా మక్కువ. వారిద్దరూ 'నడకమిత్రులు'. అన్నమాచార్య మిషన్ సారస్వతసభ ''సి.నా.రె. వంటి మహోన్నత సారస్వత మూర్తితో ప్రారంభించాలనే వారి సంకల్పం. ప్రారంభం నుండి ఈ సభ ఏర్పాటులో తమ హార్దికమైన సహకారాన్ని అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న మా అన్నయ్యకు నా నమస్కృతులు.

డాక్టర్ శ్రీ సి. నారాయణరెడ్డి గారి ద్వారా ఆవిష్కరింపబడే ఈ ''అన్నమయ్య కవితాదర్శనం'' అన్నమాచార్యమిషన్ భవిష్యత్ కార్యక్రమాలకు మార్గదర్శకమైన చక్కని 'ప్రణాళిక' ఔతుందనే విశ్వాసం.

ఈ గ్రంథ ఆవిష్కరణలో, సాహిత్యసభ ఏర్పాటులో నాకు పరిపూర్ణ సహకారాన్ని అందజేసి ఈ సేవాభాగ్యాన్ని నాతో పాటు పాలు పంచుకొన్న మా కుటుంబ సభ్యులు, హితులు, సన్నిహితులు అన్నమాచార్యమిషన్ అనుగ్రహానికి పాత్రులగుదురుగాక.

కవరుపేజీ డిజైనుతో పాటు వారి రేఖాచిత్రాలను ఈ గ్రంథంలో ప్రచురించడానికి అనుమతించి ఆశీర్వదించిన ప్రముఖ చిత్రకారులు శ్రీ గోలి శివరాం గారికి.....

ప్రూఫులు దిద్దడంలో సహకరించిన నా కుమార్తె చి. కు. సౌ వైజయంతికి...

అందంగా, ని ర్దుష్టంగా ఈ గ్రంథాన్ని రూపొందించడానికి కృషిచేసిన శ్రీ ఉదయ్ ప్రింటర్స్ అధినేత శ్రీ ప్రభాకర్ గారికి, వారి సతీమణికి, సిబ్బందికి ....

**అన్నమాచార్యమిషన్ ధన్యవాదాలు .**

అన్నమయ్య నుడులలో ......

*'' యోగ్యతలేని కష్టుఁడ నయోగ్యుఁడ నన్నిటఁజూడ గర్భని*
*ర్భాగ్యుఁడ నీ కృపామతికిఁ బ్రాప్తుఁడ నోయలమేలుమంగ నా*
*భాగ్యము నీ కృపాకరుణఁ బ్రాప్యము కావు మటంచు సారె నీ*
*భాగ్యవతీశిరోమణినిఁ బ్రస్తుతి సీసెద వేంకటేశ్వరా ''*

ఈ దినం మా ' అమ్మ తిథి '. కన్నతల్లి చరణ పద్మాలకు ఈ కృతిని సమర్పిస్తున్నాను.

ఇట్లు
మీ హితభక్తుడు

కార్తీక బహుళ విదియ
సోమవారం
13. 11.2000

**( కామిశెట్టి శ్రీనివాసులు )**



# పద్మసరోవరం

*''అలమేలుమంగ నీ వభినవరూపము*

*జలజాక్షుకన్నులకు చవులిచ్చేవమ్మా ''.(అన్నమయ్య)*

పావన స్వర్ణముఖీ తటంలో రూపొందిన శ్రీశుకమహర్షి ఆశ్రమమే నేటి తిరుచానూరు. దీనికి 'తిరుచ్చుకనూర్', 'తిరుచ్చొకనూర్' అనే వ్యవహారం ఉన్నట్లు 8,9 శతాబ్దాల నాటి తిరుమల తిరుపతి దేవాలయాల శాసనాలు చెప్తున్నవి. ఈ శ్రీశుకపురి వాసయోగ్యంగా, ధ్యానజపతపాలకు నిలయంగా, ముక్తిమార్గోపదేశ కంగా విలసిల్లినట్లు పౌరాణిక చారిత్ర కాధారాలున్నవి. శ్రీ వైష్ణవ కేంద్రంగా ప్రసిద్ధిని సంతరించుకొన్న ఈ దివ్యక్షేత్రం ఒకప్పుడు శివపూజారాధనలకు కూడా అవకాశం కలిగించినట్లు తెలుస్తున్నది. విలక్షణమైన గ్రామసభలతో, రాజాధికారుల పర్యవేక్షణతో, ఆస్తిక చింతనకు వైదిక ధర్మవ్యాప్తికి అశిథిలక్రమ వికాసం ఏర్పడినట్లు, లిఖిత సంప్రదాయ ప్రమాణాలున్నవి. తిరుచానూరు చరిత్ర పుటలు విప్పితే పద్మసరోవరంలో కాంచనకమలాలే గోచరిస్తాయి. సహస్రకిరణుని వింత వెలుగులు ప్రసరిస్తాయి. శ్రీనివాసుని హృదయకమలమే దివ్యవాసనలను వెదజల్లుతుంది.

తిరుమల దేవాలయంలోని తొలిశాసనం (క్రీ.శ. 830) తిరుచానూరు కథను తెలుపుతుంది. తిరుచానూరులో ఒక కోవెల ఉండేదని, వేంకటరమణునికి నిత్యపూజావిధులు జరిగేవని పేర్కొంటుంది. ఆ 'తిరువిలన్‌కోయిల్' లో మూలవర్లుకాక ఉత్సవమూర్తే ఉండేది. ఆమూర్తి తిరుమల వేంకటపతికి ప్రతీకగా నిలిచినదట. ఈ వెండి ఉత్సవమూర్తిని తిరుమలలో ప్రతిష్ఠించిన కీర్తి పల్లవరాణి 'సామవాయి' ది. ఉత్సవనిర్వహణకు

ఈ రజతమూర్తితో బాటు వెలలేని ముత్యాల రత్నాల ఆభరణాలు కూడా సమర్పించి నట్లు 8-9 శతాబ్దాలనాటి శాసనాలు తెలుపుతున్నవి. ఈ 'తిరువిలన్‌కోయిల్', పల్లవ చోళ బాణరాజుల సేవలను పొందింది. ప్రజలకు దుర్గమయోగ్యమైన తిరుమలలో సరియైన ఆలయప్రాకారాలు లేక, ఉత్సవాదులకు వీథులు లేకపోవడంతో తిరుచానూరులో 'తిరువిలన్‌కోయిల' అవశ్యకత ఏర్పడినట్లు 'తిరుమల ఒళుగు' అనే ప్రామాణిక వైష్ణవగ్రంథం పేర్కొంటుంది. తిరుమల శ్రీనివాసుని సన్నిధానంలో ధ్వజారోహణ ప్రారంభించి మిగిలిన ఉత్సవాలు ఊరేగింపులు తిరుచానూరులోనే నిర్వహించి, కడపటిరోజు ధ్వజావరోహణం తిరుమలలోనే జరిపేవారట. ఈ పద్ధతి సముచితంగా లేదని భగవద్రామానుజులు తిరుమల వేంకటపతికి నిత్యపూజావిధులను ఏర్పరచి, ఉత్సవాలు కూడా తిరుమలలోనే నిర్వహించేటట్లు కట్టుదిట్టం చేసినారు. తిరుమల అర్చామూర్తిని గురించి చెలరేగిన శైవ వైష్ణవ వివాదాన్ని కూడా పరిష్కరించి వేంకటేశ్వరుడు సాక్షాత్తు వైకుంఠవాసుని ప్రతిరూపమని ప్రామాణికంగా, హేతుబద్ధంగా నిరూపించిన ఘనతకూడా ఈ విశిష్టాద్వైతప్రతిష్ఠాపనాచార్యునకే దక్కుతుంది. పల్లవ చోళరాజుల మధ్య రేగిన రాజకీయ వైషమ్యాల వల్ల కూడా కొంతకాలం 'తిరువిలన్‌కోయిల్' తిరుచానూరులో మూగవోయింది. నిరాశ్రయంగా నిలిచిన ఈ కోవెల అటు ప్రభువుల, ఇటు ప్రజల నిరాదరణకు పాత్రమయింది. చోళుల శివపారమ్యతకు నిదర్శనంగ తిరుచానూరు సమీపంలో జోగిమల్లవరంలో 'పరమేశ్వరాలయం' ఏర్పడింది. తిరుచానూరు వైభవం తరిగిపోకుండా కాపాడిన ధర్మమూర్తులు యాదవరాజులు. కృష్ణభక్తులైన ఈ రాజులు పన్నెండవ శతాబ్దంలో తిరుచానూరులో శ్రీకృష్ణ బలరామమూర్తులకు కోవెల నిర్మించినారు. 16-17 శతాబ్దాలలో

కృష్ణాలయానికి దక్షిణ భాగంలో సుందరవరదరాజుల గుడి వెలిసింది. ఆ తర్వాత ఉత్తరభాగంలో అగణిత మహిమలకు నిలయమైన ఆలమేలుమంగకు మందిరం ఏర్పడింది. ఆమె 'పద్మావతిగా' భక్తులపాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నది.

భక్తపరాధీనుడైన భగవంతుడు యాత్రికుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేవాడని తెలిపే కథలెన్నో ప్రాచీన దేవాలయ వాఙ్మయాలలో కనిపిస్తున్నవి. 'తిరుమల ఒళుగు' గ్రంథంలో ఒక వృత్తాంతం ఉంది. తిరుమలలో 'శెవ్వన్' అనే గొల్లవాడు శ్రీనివాసుని భక్తుడుండేవాడు. వేంకటేశ్వరుడు అతనికి స్వప్నంలో కనిపించి ఒకచోట పాతిపెట్టబడిన నిధినిక్షేపాల గురించి తెలిపి, దానిని 'అడివారము' (కొండక్రింద) వద్ద మెట్లు కట్టడానికి, 'తిరుచ్చుకనూరుకు' (తిరుచానూరు) చక్కని మార్గాన్ని ఏర్పాటు చేయడానికి వినియోగించమని తెలిపినాడట. '' మేము వసించెడి స్థలమునకు సేవాపరులు సుఖముగా ఎక్కివచ్చుటకు మార్గమేర్పరచి మెట్లు కట్టింపుము'' అని భగవద్వాక్యం. దీనివల్ల పూర్వం తిరుమల, తిరుచానూర్లు రెండూ తిరుమల శ్రీనివాసుని కభీష్ట స్థలములని ,యాత్రికులు విరివిగ వచ్చేవారని తెలుస్తున్నది. ప్రస్తుతం కపిలతీర్థమున్నచోట, కొండక్రింద, ఒక గ్రామమున్నట్లు, తర్వాత రామానుజాచార్యులు గోవిందరాజస్వామిని శ్రీకృష్ణ మందిరంలో (పార్థసారథిస్వామి కోవెల) ప్రతిష్ఠింపించి గరుడవ్యూహంతో ఆ గుడిచుట్టూ ఒక నగరం నిర్మింపచేసినట్లు తెలుస్తున్నది. రామానుజులవారి పేర ఆచోటుకు రామానుజపురమని వ్యవహారముండేది. గోవిందరాజస్వామి ప్రాముఖ్యాన్ని సంతరించుకోవడంతో గోవిందరాజ పట్టణమని వ్యవహారప్రసిద్ధిని పొందింది. కాలక్రమేణ తిరుపతి అనే వ్యవహారాన్ని కొండమీద వేంకటపతి సన్నిధానంతోపాటు గోవిందరాజపట్టణం

కూడా స్థిరపరచుకొన్నది. తిరుపతి – తిరుమల అని వేరుచేసి కొండక్రింది, మీది నగరాలను పిలవడం అర్వాచీనమే.

తిరుచానూరు పద్మసరోవరం ఐతిహాసిక ప్రసిద్ధిని పొందింది. ''పంచమి తీర్థ మహోత్సవానికి'' తిరుపతి చుట్టుపక్కల జనం తండోపతండాలుగా చేరి పండుగ చేసుకొంటారు. లక్ష్మీదేవి ఈ పద్మసరోవరంలో ఆవిర్భవించిన రోజుగా భావించి ముత్తైదువలు పసుపు కుంకుమలు ధరించి ఆ కొలనులో స్నానం చేస్తారు. ఈ సంప్రదాయం వెనుక ఒక అందమైన పౌరాణిక గాథ ఉంది.

నైమిశారణ్యంలోని మునులకు త్రిమూర్తులలో త్రిగుణాతీతు లెవ్వరో తెలుసుకోవాలనే వింత ఆలోచన కలిగింది. పాదంలో నేత్రాన్ని దాచుకొన్న భృగువు ఈ పరీక్షకు పూనుకొన్నాడు. సత్యలోకం, కైలాసం వెళ్లి నిరుత్సాహాన్ని పొందిన మహర్షి వైకుంఠం చేరుకుంటాడు. తనరాకను గమనింపక రమావినోదియై మైమరచిన శేషశయనుని వక్షశ్శయ్యను భృగువు పాదంతో తన్నుతాడు. జడదారి కాలదన్నిన కాపురం సిరికి నిలువరానిది. తనకు జరిగిన అవమానాన్ని సహించి, మునికి సపర్యలు చేస్తున్న పతిపై కుపిత అయిన లక్ష్మి వైకుంఠవాసుని వదలి పాతాళము చేరి కపిలమహర్షి పూజలందుకొనసాగినది. అగస్త్యప్రార్థిత అయిన మహాలక్ష్మి కరవీరపురం (కొల్హాపురం) చేరుకొన్నది. నీళాదేవిని వైకుంఠంలో నిలిపి, భూదేవి తోడుగ శ్రీనివాసుడు లక్ష్మి అన్వేషణకు బయలుదేరినాడు. కొల్హాపురంలో తనభార్య ఉనికిని తెలుసుకొని ఆమె చెంతచేరి ప్రదక్షిణలు చేయసాగినాడు. ఇట్లా పదేండ్లు గడిచినవి. లక్ష్మి కనికరించి అశరీరవాణితో పలికించినది. '' ఓ సిరిలేని శ్రీనివాస ! దక్షిణ దిశగా వెళ్లు. కృష్ణవేణీనదికి 22 యోజనాల

దూరంలో స్వర్ణముఖరీ నది ప్రవహిస్తున్నది. ఆ నదీతటంలో ఒక సరోవరాన్ని నిర్మించు. స్వర్ణకమలాన్ని స్థాపించు. దేవలోకం నుండి బంగారు కమలాలు తెచ్చి పండ్రెండేండ్లు మహాలక్ష్మీ మంత్రాన్ని జపిస్తూ అర్చించు. లక్ష్మి ప్రసన్న మవుతుంది. ఆ స్వర్ణకమలంలో పదహారేండ్ల కన్యగ శ్రీదేవి ఆవిర్భవిస్తుంది. శీఘ్రంగా వెళ్లు.'' మహావిష్ణువు గరుడారూఢుడై స్వర్ణముఖరిని దర్శించినాడు. ఆదివరాహస్వామి వాసంచేసే అంజనాద్రిని చేరుకొన్నాడు. స్వామిపుష్కరిణిలో స్నానం చేసినాడు. అక్కడ వైఖానసమహర్షి అందించిన ఆతిథ్యాన్ని స్వీకరించినాడు. మునుల పిలుపు నందుకొన్నాడు. అశ్వాకృతిని పొందిన గరుత్మంతుని ఎక్కి గిరికి దక్షిణభాగంలో స్వర్ణముఖరీ తీరాన్ని చేరుకొన్నాడు.

శ్రీనివాసుడు తన కుంతాయుధంతో తటాకాన్ని త్రవ్వినాడు. వాయువును స్మరించినాడు. ఇంద్రుని అనుమతితో దేవలోకం నుండి బంగారు కమలాలను తెప్పించినాడు. స్వర్ణకమలాన్ని ప్రతిష్ఠించినాడు. గంధవహుడు తెచ్చిన దివ్యకమలాలతో మహాలక్ష్మీ మంత్రాన్ని అనుష్ఠిస్తూ అర్చన సాగించినాడు. ఆ లీలామానుషవిగ్రహుని సామాన్య మానవునిగా భావించి అప్సరసలు తపోభంగం చేయ సంకల్పించి భంగపడ్డారు. శ్రీనివాసుని అర్ధనిమీలితనేత్రాలనుండి వెలువడిన విష్ణుమాయ ఆ వేల్పులేమలను మోహబద్ధలను చేసింది. శ్రీనివాసుని తపశ్చర్య అకుంఠితంగా సాగింది. బ్రాహ్మీముహూర్తంలో మేల్కొని తాను స్వహస్తాలతో నిర్మించిన పద్మసరోవరంలో స్నానం చేసి, క్షీరమేపానంగ భాస్కరుని సన్నిధిలో పశ్చిమాభిముఖుడై కూర్చొని పండ్రెండేండ్లు అచంచలదీక్షతో మహాలక్ష్మిని అర్చించినాడు. భార్యను అలక్ష్యం చేసిన భర్తలకు ఈమాత్రం తపన లేకపోతే ఎట్లా ? శ్రీనివాసుని భక్తపరతంత్రతకు లక్ష్మీదేవి అనుగ్రహం ఎంతైనా

అవసరం. సిరి ఉరమున లేకుంటే శ్రీనివాసుని వరదహస్తానికి వర్చస్సులేదు. లక్ష్మీ విరహిత కలియుగవేంకటపతి అవతారగాథ అపార్థముపాలే అయ్యేది. అశరీరవాణి మాట నిజమైంది. శ్రీనివాసుని తపస్సు ఫలించింది.


కార్తీకమాసం - శుక్లపక్షం - పంచమి - శుక్రవారం - ఉత్తరాషాఢ నక్షత్రం - పుణ్యముహూర్తంలో సహస్రకిరణ స్పర్శతో స్వర్ణకమలం వికసించింది. పద్మసరోవరం మధ్యలో ఒక తేజోరాశి ఆవిర్భవించింది. నాలుగువైపుల మదగజాలు కమలాలను పైకెత్తిపట్టినవి. కాంచనపద్మంలోని సహస్రదళాలు విచ్చుకొన్నవి. పద్మకర్ణికపై పద్మాసనాసీన అయినది. చేతులలో పద్మాలు, వికసించిన పద్మాలవంటి కళ్లు, ముకుళించిన పద్మాలవంటి కుచాలు, ఆమె ఉచ్ఛ్వాసనిశ్వాసలలో పద్మసుగంధం, పద్మంలాంటి ముఖం - దరహసితవదనంతో విశాలనయనాలతో అరుణబింబాధరి సంపల్లక్ష్మి అవతరించినది. ఆమె ఒడలంతా కనకరత్నాభరణాలు. కర్ణికోత్పల తాటంకాలతో, ముత్యాల పట్టాలు కట్టిన ముంగురులతో, విచిత్రాంబరా లతో మెరుపుతీగెవలె, వెన్నెలబొమ్మవలె నడచివచ్చినది. కరపద్మాలతో కల్హారమాలను శ్రీనివాసునికి కంఠార్పితం చేసినది. దివ్యతులసీ సుగంధబంధురమైన వైకుంఠపతి వక్షశ్శయ్య నిలిచినది అలమేలుమంగ, నిత్యానపాయిని. కళ్లతోనే అంజలి ఘటించినది ఆ హరి పట్టపురాణి. కృతార్థుడైన శ్రీనివాసుడు దేవత లందరు ఆశ్చర్యానందాలతో తిలకిస్తూ ఉండగ గరుడారూఢుడై శేషాచలం చేరుకొన్నాడు. శ్రీదేవితో కూడి శ్రీపతి స్వామిపుష్కరిణీతటంలో ఆనందనిలయుడై భక్తులకు ఇహంలోనే మోక్షానందాన్ని ప్రసాదిస్తున్నాడు.

అది తిరుచానూరు పద్మసరోవరం. ఈ పద్మసరోవర మాహాత్మ్యాన్ని నారదవసిష్ఠమరీచి అత్రిఅంగిరస పులస్త్యపులహక్రతు మహర్షులు

ప్రస్తుతించినారు. తొలుత ఈ పద్మసరోవరాన్ని ఆస్తికులందరు భక్తిప్రపత్తులతో సేవించుకోసాగినారు. వ్యాసపుత్రుడు శుకమహర్షి ఇక్కడ ఆశ్రయం ఏర్పరచుకొని ఆధ్యాత్మయోగం సాధించినాడట. ఈ ఋషి పేర గ్రామం ప్రసిద్ధిపొందింది. 'శ్రీశుకునూరే' 'తిరుచుకునూరుగ', 'తిరుచానూరుగ' పరిణమించినది, భక్తుల కోరికలకు చిహ్నంగ రాజాధికారుల అండదండలతో క్రమంగ విష్ణు శివ దేవాలయాలు ఆవిర్భవించినవి. నేడు ప్రధానంగ 'పద్మావతీదేవి' సన్నిధానం పూర్వవైభవాలను సంతరించుకొంటున్నది. తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని ఈకోవెల ఈమధ్యనే బంగారు 'శాంతివిమానాన్ని' కూడ నిలుపుకొన్నది. తిరుచానూరు శాంతివిమానపద్మావతి తిరుమల ఆనందనిలయ శ్రీనివాసుని దిక్కై నిలిచినది. కార్తీకమాసంలో పాంచరాత్రాగమానుసారం ఈలక్ష్మీ దేవికి బ్రహ్మోత్సవాలు తిరుమలవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సరణిలోనే నిర్వహింపబడుతున్నవి. 'పంచమితీర్థ' పండుగతో ఇవి పరిసమాప్తమవుతున్నవి. ఆ పర్వదినాన తిరుమల శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శ్రీనివాసుడు తన సతి ఆలమేలుమంగకు పంపే తులసి, పసుపు, పీతాంబరం, పణ్యారం (పడి), దేవాలయ మర్యాదలతో తిరుమల తిరువీథులలో ఊరేగి తిరుచానూరు చేరుకొంటాయి. తిరుచానూరు పద్మావతి బంగరు పల్లకీలో ఊరేగి ప్రత్యేక చూర్ణాభిషేకాలు నిర్వర్తించుకొని పద్మసరోవరమండపం చేరుకొంటుంది సుదర్శనచక్రంతోపాటు. తిరుమల సార్వభౌముడు శ్రీనివాసుడు పంపిన 'పడి'ని దేవాలయ మర్యాదలతో స్వీకరించి సరోవరమండపం చేరుస్తారు. ఆ స్నపనమండపంలో పద్మావతీదేవికి, సుదర్శనదేవునికి తిరుమంజనం సంప్రదాయబద్ధంగా, వైభవంగా సాగుతుంది. ఆ సుదర్శన చక్రంతోపాటు అక్కడ గుమిగూడిన వేలాది

యాత్రికులు పద్మసరోవరంలో మునకలు వేస్తారు. ఈ చక్రస్నానం ముగిసేంతవరకు తిరుమలలో శ్రీనివాసునికి ఏ పూజలు ఉండవు. ఈ పవిత్రసుందరమైన సన్నివేశం తిలకించడానికి, తనభార్య పద్మసరోవరంలో ఆవిర్భవించిన తరుణాన ఆ జన్మోత్సవ వేడుకలలో పాల్గొనడానికి 'శ్రీపతి' తిరుచానూరులోనే ఉంటాడు. ధర్మపత్ని విషయంలో ప్రతిఒక్కరు పాటించ వలసిన ధర్మాన్ని ఈ ''పద్మావతీ శ్రీనివాసుల కథ'' తెలుపుతుంది.

తిరుచానూరులో వెలసిన మహాలక్ష్మి తిరుమల శ్రీనివాసునికే రక్ష. 'శ్రీనివాసో రక్షతి'.



## అన్నమయ్య అలమేలుమంగా శ్రీ వేంకటేశ్వర శతకం

తాళ్ళపాక కవుల సంకీర్తన రాగిరేకులలో మనకు లభ్యమైనవి *12000* శృంగార అధ్యాత్మ సంకీర్తనలు, మంజరీద్విపద రచన శృంగారమంజరి మాత్రమే. తాళ్లపాక చిన్నన్న, అన్నమాచార్య జీవిత చరిత్రలో, అన్నమయ్య *32000* శృంగారాధ్యాత్మిక సంకీర్తనలు, శృంగారమంజరి, ద్విపద రామాయణం, పదకొండు శతకాలు, అనేక భాషలలో ప్రబంధాలు, సంస్కృతంలో వేంకటాచల మాహాత్మ్యం, సంకీర్తన లక్షణం రచించినట్లు పేర్కొన్నాడు. వావిళ్ల వారు *1947* లో శ్రీ వేంకటేశ్వర శతకాన్ని ప్రచురించినారు.

అన్నమయ్య ఎనిమిదేండ్ల వయస్సులో కొండ ఎక్కుతూ మోకాళ్ల పర్వతం వద్ద అలసి సొలసిపోయినప్పుడు అలమేలుమంగమ్మ సాక్షాత్కరించి ఆ బాలునికి ప్రసాదాన్నములను తినిపించినదట.

..............................ఆ పద్మ
తనకేల నిడు ప్రసాదప్రభావమున
పరమసారస్వతపారీణుడగు చు
సరసకవిత్వ వాచాప్రౌఢి మెఱసి
యలమేలుమంగకు నాశుమార్గమున
సలలితంబుగ నొక్క శతకంబుఁ జెప్పి★

★ చూడు అన్న. చరిత్ర పు. *18* తి.తి. దే. తృతీయ ముద్రణ *1978*

ఈ శతకంలోని నాలుగు పద్యాలను ఉదహరిస్తూ కీ.శే. వేటూరి ప్రభాకర శాస్త్రిగారు '' వేంకటేశ్వరా యని పద్యాంత సంబోధన మున్నను నిందుఁబ్రతిపద్యమును నలమేలుమంగాంబికా ప్రస్తుతిపరమే. కడపద్యములో కవికూడ - అమ్మకు అలమేల్మంగకు పద్యశతము చెప్పితి నననె. కనుక నిది యలమేల్మంగాంబికాస్తుతి శతకమేయనఁదగినది'' +

ఈ శతకము చూడవలెనన్న నా ఆశ తొలుత చిగిరింప చేసినవారు మదరాసు ప్రాచ్యపుస్తక భాండాగారమున పనిచేసే తీర్థం శ్రీధరమూర్తిగారు. వారు వావిళ్ల వారి ముద్రితప్రతికి నఖలు వ్రాసి పంపినారు. (17-7-1977) ఆ శతకం వ్రాతప్రతిలో ఒక పద్యం కూడ వ్రాసి పంపినారు.

భళిర ! రసోక్తులన్ మధురభక్తి సెలంగ ఁదాళ్లపాక స
త్కులమణి యన్నమయ్య తనకుం గులదైవము వేంకటేశ్వరున్
గల మధురంపుఁ బద్యశతకమ్మునఁ బాడెను భక్తిరక్తులు
జ్వాలముగ భాసిలన్, మహిని సత్కవు లెల్లరు నిచ్చమెచ్చఁగాన్

ఈ వ్రాత ప్రతి అందిన తర్వాత నాకు మిత్రులు కె.వి. రాఘవాచారిగారు ముద్రితప్రతిని తెచ్చి యిచ్చినారు. ఈ మధురమైన శతకాన్ని ప్రజలకు అందివ్వాలన్న సంకల్పం అలమేలుమంగమ్మ అనుగ్రహం వల్ల యిప్పటికి నెరవేరింది. వావిళ్ల ప్రతిలో ప్రకాశకులు ఈ ప్రతిని కాకినాడ సాహిత్యపరిషత్పుస్తక భాండారము నుండి గ్రహించినట్లు తెలిపినారు. 'తండయార్పేట చెన్న పట్నము 1947) అపుడు దాని వెల రూ. 0-4-0 అణాలు. ఈ గ్రంథానికి పీఠిక వ్రాస్తు కీ.శే నిడదవోలు వెంకటరావుగారు ''వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రి గారు శతక వాఙ్మయములోని శృంగారశతకముల ముద్రింప దలఁచి ముందీ వేంకటేశ్వర శతకముతో శ్రీకారము చుట్టి

+ అన్న. చరిత్ర పీఠిక పు. 16

భక్తిశృంగారములు రెండును మేళవింపఁబడి యుండుట చేత సాహితీతo
విమర్శకులకు చరిత్రకారులకు మిగుల నుపయుక్తము. మేలి తెలు
పలుకుబళ్లు కలిగి ప్రాచీన భాషా సంప్రదాయములను దెలుపుటచే
పండితులకు భాషాతత్త్వజిజ్ఞాసువులకు నుపయుక్తము. భ
రసప్లావితమగుటచే పామరజన రంజకము. శృంగార శతకహారమున.
నాయకమణియగు నిట్టి శతకములతోఁ బ్రారంభించి శృంగార శతకశాఖ
సముద్ధరించుటకుఁ బూనుకొనిన శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రుల
కాంధ్రలోక మెంతయేని కృతజ్ఞత చూపఁదగి యున్నది'' అన్న నిడదవ
వారి వాక్యాలు శిరోధార్యాలు.

ఈ శతకాన్ని యథాతథంగ అందివ్వాలనే దృష్టి. మరుగున ప
ఈ శతకాన్ని కవి పండిత లోకం పరిశీలించి లుప్తమైన పాదాలను, శబ్దా
పూరిస్తారని నిర్మాణాత్మకమైన సూచనలను చేస్తారని ఆశంస. మరొక
లభిస్తుందనే ఆశ కూడ లేకపోలేదు. నా నిరీక్షణ సఫలమౌతే మలిముద్ర
విషయపుష్టంగ సిద్ధంచేసి సారస్వతలోకానికి అందివ్వగలను.

అన్నమయ్య వేంకటేశ్వరుని సంబోధించినా 'ఉద్దేశించినది అల
మంగనే. 'అలర్‌మేల్ మంగ' అనే ద్రవిడ శబ్దానికి ''పూవుమీద ని
యౌవనవతి యనే'' అర్థము. పూవుమీద వెలసిన పూబోడికి పూల
పద్యాలనే అర్పించినాడు. శార్దూల మత్తేభాలను కాదని ఉత్పల చ
మాలలను స్వీకరించడంలోనే అన్నమయ్య చిత్తవృత్తి సుకుమార ప్ర
గోచరిస్తాయి. మహాలక్ష్మికి యిష్టమైన కలువలను సంపెంగలను మా
అలంకరించినాడు. అలమేలుమంగను అన్నమయ్య తనకన్న తల్లి
భావించినాడు. ఈ తల్లి మీద వందల కొలది పాటల్ని రచించి
'అమ్మ' అనే ఈ హరిదేవేరిని సంబోధిస్తాడు . 'అమ్మమ్మ ఏ

అలమేల్మంగ నాచారమ్మ' 'జలజల రాలీని జాజులు మాయమ్మకు' 'ధరమము విచారించ తగునమ్మా' 'పలుకు తేనెల తల్లి' 'విచ్చేయమ్మ వెన్నెల బొమ్మ' ఇట్లానే పాటలన్నీ సాగుతాయి. ఈ శతకంలోని పద్యాలు ఎన్నో పాటల్లో తొంగి చూస్తాయి. 'పలుకుల తేనెలన్' (పలుకుతేనెల తల్లి); 'వాఁగుబళాజగత్పతికి' (చక్కని తల్లికి చాంగుభళా); 'తలఁచిన గుండె జల్లనను' (తలచిన హృదయము ఝల్లను) ఇట్లా ఉదహరిస్తూ పోతే పెద్ద గ్రంథమే ఔతుంది. అలమేలుమంగ శ్రీనివాసుని ప్రేమ మారగొనడానికి 'తురుష్కదేశ బీబీయెలప్రువ్వ పయ్యెద' తో వగలు కురిపించినదట. ఆమెది 'నేత్రాంచల గర్వ వీక్షణ సుహాస' మట అన్నమయ్య అలమేలుమంగకు చేసిన 'వాక్ప్రసూనముల పూజలు'' ఈ శతకమంతా నిండి ఉన్నవి.

మనం కలిసి చదువుకొందాం



మ. శ్రీసతి నీల జాంబవతి శ్రీయమునాసతి సత్యభామ ధా
శ్రీసతి రుక్మిణీరమణి దేవియిలాసతి వీర లందఱున్
జేసినసేవ చేసెదను జేకొన శ్రీయలమేలుమంగ నీ
మూసినముత్యమై యురము ముంగిటఁ జెంగట వేంకటేశ్వరా !

ఉ. కన్నులుగల్గి కొమ్మ నిను గప్పుముఁ జేకొన లేఁతనవ్వు నీ
కెన్నఁడు మోవి నిచ్చినదొ యేగతి మెచ్చితొ యెట్టులుండెనో
యన్నిట, నేనెజాణ నని యందువు శ్రీయలమేలుమంగకే
మన్నన నెట్టు లిచ్చితివొ మాటలఁ జిక్కవు వేం .... 2

చ. కిలకిల నవ్వు నవ్వి తిలకించితి మంచి సుధారసంబు నీ
పలుకులతేనెలన్ విభునిఁ బట్టముఁ గట్టితి నీదుకౌఁగిటన్
వలదని చెప్పినన్ వినవు వద్దు సుమీ యలమేలుమంగ నీ
కెలవు లటంచు నెచ్చెలులు కీర్తన సేతురు వేం .... 3

ఉ. నీవును దాను గూడెఁ దరుణీమణి శ్రీయలమేలుమంగ నా
నావిధవైభవంబుల ననారతముం జెలువొందు నేఁడు నీ
వావలిమోము చేసి తని యప్పటినుండియుఁ బల్కవిట్టులా
దేవర చిత్త మెవ్వరికిఁ దేర్పఁగ శక్యమె వేం.....

ఉ. ఓలలితాంగి! యోకలికి! యోయెలజవ్వని! యోవధూటి యో
గోల! మెఱుంగుఁజూపుకనుఁగోనల నోయల మేలుమంగ మ
మ్మేలినతల్లి నీవిభున కించుక మాదెసఁ జూపు మంచు నీ
పాలికిఁ జేరి మ్రొక్కుదురు పద్మభవాదులు వేం..... 5

చ. చికురభరంబుచే (నదిమి) శ్రీలలితాంగివి నీవు నాగుణా
ధికునియురంబుపై రతులఁ దేలుచు శ్రీయలమేలుమంగ నీ
లికుచకుచ ప్రభావమున లేఁతవయస్సున నింత నేతురా
వెకలి వటంబ్రు నెచ్చెలులు వేడ్కల నీసతి వేం ... 6

చ. ఒకమఱి నీవు కన్గొనల నొయ్యనఁ జూచిన నీవిభుండు లోఁ
గకవికఁ దర్పుఁ జేరునట కౌఁగిటి కోయల మేలుమంగ నీ
వికచవిలాస మంచు నరవిందమరందపుఁదేనెపల్కులన్
బికశుక పంక్తి నీకుఁ దలఁపించును నీసతి వేం ..... 7

ఉ. కూరిమి సానవట్టిన చకోరపుఁగన్నుఁగొనల్ దళుక్కునన్
జేరువ మించులై మెఱయఁ జిమ్ములబొమ్మలఁ బంపు నవ్వు దై
వారఁగఁ గాంచి నీతరుణి వన్నెల శ్రీయలమేలుమంగ నీ
సొంపు నేర్పుఁ జక్కఁగొనెఁ జక్కని మోమున వేం ..... 8

ఉ. అయలసంబు లానడపు లాకనుఁగ్రేవల ముద్దుచూపు లా
యాయెలనవ్వు మాటల ప్రియంబులు నీ కలమేలుమంగ నీ
మాయలొ ప్రాణవల్లభుని మక్కువ చేతలొ చెప్పు మంచు లేఁ
బ్రాయపు నీసతిం జెలులు పల్కిరి పల్మఱు వేం..... 9

ఉ. కన్నార మీటి మీటి పులకించి తలంచి మనోజలీలఁ దా
నున్న తెఱంగు నెచ్చెలుల కొయ్యనఁ జెప్పఁగబూనఁ జెప్పరా
కన్నువ సిగ్గుతో నలరు నల్లన శ్రీయలమేలుమంగ నీ
వన్నెలసేఁత లెట్టివొ సువాళము లెట్టివొ వేం.... 10

చ. సరసిజసంభవాది దివిజప్రకరంబులసంపదల్ సువి
స్తరములు గాఁగఁ గన్గొనలఁ జల్లెడు శ్రీయలమేలుమంగ నీ
తరుణియురంబునం జెలఁగఁ దన్మయ మందెదు నీకు బ్రాఁతియే
పరమపద ప్రభుత్వము నపారమహత్త్వము వేం.... 11

చ. తరుణి ! మహానిధానమ ! సుధామయకూపసమ స్తవైభవా
భరణమ ! దేవదేవుని కృపామతి ! యోయలమేలుమంగ ! నీ
కరుణయ చాలు లోకములఁ గావఁగ నంచు మునీంద్రులున్
సురల్ నిరతి నుతించి మ్రొక్కుదురు నీ ప్రియకాంతను వేం...12

చ. చెదరిన చిన్ని లేఁగురులు చెక్కున జాఱఁగ ముద్దుమోముతో
వదలినకొప్పుతోడ నిడువాలిక కన్నులు నిగ్గు దేఱఁగా
నుదుటున నిన్నుఁ గూడి మహిమోన్నతితో నలమేలుమంగ నీ
యెదుట మనోజసంపదల నేగతి నుండెనొ వేం.... 13

చ. తొలకరిమించు తొయ్యలి వధూమణి చక్కనితల్లి మానినీ
తిలకమ దేవదేవుని సతీమణి యోయలమేలుమంగ నీ
సొలపులచూపులే విభునిచూపులవిందు లటంచు నెచ్చెలుల్
పలుకఁగ నిన్నుఁ జూచి నగుఁ బైకొని నీసతి వేం 14

చ. తలఁచుఁ గరంగు మైమఱచుఁ దన్మయ మందును జిత్తజాగ్నిని
వ్వలయుచు దూరు నస్సురను నర్మిలితో నలమేలుమంగ నీ,
వలిగిననంతనే కదుఁ బ్రియంబిఁక నేమని చెప్ప నేఁడువో
కలిగినప్రేమ మింతయుఁ బ్రకాశము తోఁచెడు వేం..... 15

ఉ. నించిన పంచదారలును నేతుఁలు దేనెలుఁ గమ్మ గాఁగఁ దా
లించినకూరలున్ బరిమళించగ నయ్యలమేలుమంగ వ
డ్డించిన నిర్మలాన్నములు డెంద మెలర్పఁగ నారగించు నీ
మించిన వేయుచేతులను మేలములాడుచు వేం ..... 16

ఉ. అతఁడె నీవు, నీ వనఁగ నాతఁడు, నీపలుకే తలంపఁగా
నాతనిపల్కు 'నీహృదయ మాతఁడె పో' యలమేలుమంగ నీ
చేతిదె సర్వజంతువుల జీవన మంతయు నంచు సన్ముని
వ్రాతము సన్నుతించు ననివారణ నీసతి వేం ..... 17

ఉ. లోలవిలోలనేత్రకుఁ దళుక్కున తప్పులు వంచి యెత్తినన్
మేలిమిఁ జెక్కుటద్దముల మేలములై యలమేలుమంగకున్
నీలపయోదపుందుఱుము నిగ్గుతటిల్లతలే యటంచు న
న్నీలనిమీలనంబులకె మెత్తువు నీవును వేం ..... 18

ఉ. పక్ష్మలనేత్ర! యోచిలుకపల్కులకల్కి! సరోజవల్లి! యో
లక్ష్మి లతాంగి యోబహుకళావతి యోయలమేలుమంగ నీ
సూక్ష్మవివేకలీలలకుఁ జొక్కితి నంచు నఖేందువల్లికా
లక్ష్మవికాసతన్ సతిఁ జెలంగఁగఁజేతువు వేం ..... 19

చ. లలితపుఁగంకణాంగదకలధ్వని ఘల్లని మ్రోయ నుంగరం
బులు మణినీల కాంతుల ప్రభుత్వముతో నలమేలుమంగ గు
బ్బల పెనువ్రేఁగుతోఁ దుఱుముభారముతో నినుఁ జేరవచ్చు నం,
దెలు మొలనూలు ఘంటలుఁ బ్రతిధ్వను లీనఁగ వేం... 20

ఉ. కుంకుమకస్తురీ ప్రభ బుగుల్కొనఁ జెక్కుల జాఱ దివ్యతా
టంకమణిప్రభాప్రతివిడంబముతో నలమేలుమంగ భ్రూ
జంకెల నందలింపఁగనె జల్లనెఁ జిత్తము నీకు నంతలో
నంకన మించు మిమ్ముఁ బులకాంకురకోటులు వేం..... 21

ఉ. కస్తురి పచ్చకప్పురముఁ గమ్మనిపుప్పొడి ధూళ్లు హత్తి శ్రీ
హస్తమునందుఁ దట్టుపునుఁగందుచు శ్రీయలమేలుమంగ భా
ర్యస్తనవైభవంబులఁ గరంగుచు నిన్ను గఱంగ మెత్తు నీ
కౌస్తుభరత్న సౌధమునఁ గౌఁగిటిపాన్పున వేం..... 22

ఉ. అందవు కోసి యిమ్ము విరు లంచును జేరలమేలుమంగ ని
న్నుందగఁగోరఁ జెక్కులటు నొక్కిన నాకును నందవంచు న
య్యిందుముఖిం బ్రియంబలర నెత్తుచుఁ బువ్వులు కోయఁజేయ ని
ష్యందమరందఘర్మరససంగతు లబ్బెను వేం.... 23

ఉ. ఒక్కొక నాఁటి రాత్రి సకలోన్నతుఁడైన ఖగేంద్ర మూర్తిపై
నెక్కి వినోదలీలఁ జరియించుచు నయ్యలమేలుమంగ మో
మక్కునఁ జేర్చుచున్ బహువిహారములన్ వనవీథులంబ్రియం
బెక్కువగాఁ జెలంగువిధ మే మని చెప్పుదు వేం..... 24

దుగ్ధపయోధికన్య జలధుల్ జగముల్ దనకుక్షినున్న సు
స్నిగ్ధకృశోదరాంగి తులసిం బ్రియురాలలమేలుమంగ యీ
.... .... ..... నుచు నిన్ను మునీంద్ర కన్యకల్
దిగ్ధరణీధరంబుల నుతింతురు నవ్వుచు వేం.... 25
పాయని జాజిపువ్వులనె పట్టుక బాయు .... ......
.............. రాహుతుఁడైనపు డాయల మేలుమంగ ని
శ్రేయసలక్ష్మి నీశరము చెంగట నొప్పెఁ దురుష్క దేశబి
బ్బీయెలపువ్వు పయ్యెదనె ప్రేమపునవ్వున వేం ..... 26
ఓ చెలి! యోలతాప్రతిమ! యోమృగలోచన! యోచకోరిరో!
యోచదురాల! యోచిలుక! యో .... యలమేలుమంగ నీ
చూచినచూపులే విభుఁడు చూచినచూపు లటంచు నీసతిన్
ఖేచరసిద్ధకామినులు కీర్తనసేతురు వేం ...... 27

మంగళ మమ్మకున్ సకల మంగళ మంబుజ నేత్రకున్ జయా
మంగళ మిందిరాసతికి మంగళ మీయలమేలుమంగకున్
మంగళమందు నే మఱియు మంగళమందును దేవలోక ది
వ్యాంగన లెల్ల నీసతికి నారతు లిత్తురు వేం .... 28

వెలఁది మహాపరాధములు వేయును జేసితిఁ గావుమన్న నీ
పులకలు మేనిఘాతలును బూఁతలు జూ చలమేలుమంగ నీ
యలకలు దీర్చి చెక్కు చెమ టల్లన గోళ్లను జిమ్మి పయ్యెదన్
బలుచనినవ్వుతో విసరుఁ బై చెమ టారఁగ వేం ..... 29

ఉ. ఏచతురత్వ మేమహిమ మేమి విలాస మదేమి విభ్రమం
బీ చెలువంపు సంపదయు నిందుముఖుల్ జగదేకమోహినుల్
చూచి తలంట వేడ్కపడి చూతురు నీయలమేలుమంగ లీ
లాచికురంపుఁ గ్రుమ్మడి కెలంకుల నిగ్గులు వేం.... 30

చ. పరిమళమో కదంబమొ ప్రభల్ విడ నించిననిగ్గొ నిర్మలా
భరణమొ నిత్యవైభవమొ భాగ్యమొ శ్రీయలమేలుమంగ భూ
ధరునకు నాదిలక్ష్మి యని తత్త్వమహత్త్వరహస్యవేత్తలం
బరమున నుండి నీవనితఁ బ్రస్తుతి సేతురు వేం..... 31

చ. తిరుమగు మంచి కుందనపుఁదీగపయిన్ ఘనవక్రవాకముల్
పరగినరీతిఁ జన్నుఁగవ భామముతో నలమేలుమంగ నీ
యురముపయిం జెలంగఁగని యోగిజనంబులు నీలమేఘవి
స్ఫురణముతోడి మిం చనుచుఁజూచి నుతింతురు వేంక 32

చ. కొలఁదికిమీఱఁ గ్రొవ్విరులు కొప్పునఁ జాఱఁగఁ జూపుకన్నులక్
గులుకుచు నుండ నెన్నుదుటికుంకుమతో నలమేలుమంగ వె
న్నెలనునుఁదీగయై కళలునించినపుత్తడి బొమ్మయై నినుం
గలికి కరంబునం జెనయఁగంటిరిగా తమి వేం..... 33

ఉ. పెడమర చూచి చూపు జళిపించిన నెట్లు ధరింతువో ప్రియం
బడరఁగఁ గౌనుదీగ నులియన్........................నన్
సడివడి యెంతవేఁగుదువొ చక్కని శ్రీయల మేలుమంగ నీ
వెడవగు మోముఁజూచి నగి వెన్నెల చల్లిన వేం... 34

ఉ.   ...... గుజ్జెన గూళ్ళును బైఁడిపాళ్ళు మా
యమ్మకు బొమ్మరిండ్లు లలితాంగికి మాయలమేలుమంగకున్
బొమ్మలు బొమ్మపొత్తికలు బోనపుదొంతు లటంచు నీసతిన్
నెమ్మి భజించి మ్రొక్కుదురు నిర్జరకాంతలు వేం ...   35

ఉ.   ఓకమనీయకంజముఖి ! యోవలరాయనితల్లి ! యోసుధా
సైకతపాతురీజఘన చక్రిణి ! యోయలమేలుమంగ ! నీ
వే కరుణించి కావుమని వేడ్కల నింద్రపురంధ్రు లందఱున్
బైకొని నీలతాదలితిమ బ్రస్తుతిసేతురు వేం .....   36

ఉ.   జాగరమేల చేసెదవు చంద్రనిభానన పవ్వళింపు నీ
భోగపరిశ్రమంబులకు భూషణమై యలమేలుమంగ నీ
యోగవియోగలీల లవి యోగినికన్యలు నీవధూటి నా
యాగతి బుజ్జగింతురు మహావినయంబున వేం ....   37

ఉ.   పల్లవపాణి విశ్వగురుభామిని యుక్తి ప్రపంచ మంతకున్
దల్లి సమస్తజీవులనిదానము శ్రీయలమేలుమంగ నీ
వల్లనిమాపు చిల్కు వెదవల్లఁగఁ బుణ్యులమైతి మంద్రు భూ
మెల్లను నీవధూమణి న నేకవిధంబుల వేం ......   38

వ.   వెఱఁగిడఁగా నదల్చెదవు వేరివఁ దిట్టెదు కౌఁగిలించినన్
గొఱఁతలె యెన్నఁజాచెదవు * కోపము న ద్దలమేలుమంగ నా

---

* 'కోపము నందల మేలుమంగ' మండనోపు

వెఱ పిఁకనైనఁ దీర్పు మని వేడ్కల నీవు మనోజలీలలన్
దఱితఱి నింతిఁ గూడుటలుఁ దత్తఱపాటులు వేం ..... 39

ఉ. రావుగ, మమ్ము నేయుపరాధశతంబుల సంతముల్ సదా

...... ........ ......... .......

...... ........ .......... .........

కాపురమున్ నిరంతరము గల్కితనంబును వేం ..... 40

చ. వెలయ వసంతవేళ వనవీథుల నవగిపువ్వుటిండ్లలో
నలరుచుఁ బుష్పవృష్టి నలపొర్చుము నీ వలమేలుమంగతో
నలరఁగ నేఁగి వచ్చి యలపారఁగఁ గస్తురిపీట మజ్జనం
బెలమి వహించి గంధతతు లిచ్చియుఁ గ్రమ్మఱ మజ్జనంబు వెం
పొలయఁగనాడుతీర్థముల నబ్బు పయోధులు వేం..... 41

చ. వెలయఁగ వేంకటాచలమువీథులఁ గమ్మనిపుష్పవృష్టి కిం
పలరఁగ నేఁగి వచ్చి యలపారఁగ నయ్యల మేలుమంగతో
నలరఁగఁ గోరకమ్ముల లతాంగన లిమ్ముల సీసఁ జల్లఁగాఁ
గలకల నవ్వ మిమ్ముఁ గలకంఠశుకావళి వేం ..... 42

ఉ. ఎక్కడి కేఁగి వచ్చితి రమేశ్వర నీతనుదివ్యగంధ మే
చక్కనియింతిమేని దని సారెకు నీయల మేలుమంగ నీ
చెక్కు గళంబు గోళ్లవడిఁ జేర్చుచు నీయలపార్చి వేఁడుటల్
మక్కువగల్గుకాంతలకు మర్మరహస్యము వేం.... 43

* ఈ పద్యములో ఐదు పాదములున్నవి.

ఉ. ..............................లును బబ్బిలికాయలు పైఁడిమట్టియల్
మోద మెలర్ప నందియలు మ్రోయఁగనయ్యలమేలుమంగ క
త్యాదరలీలఁబాడ బలువంచును వేదము ..........................
..................................ను వేం ............................. 44

ఉ. కాంచనరత్న సూత్ర కటకంబులు సందులదండలుఙ్ బ్రభల్
ముంచిన మేఖలావళులు మ్రోయగ నయ్యలమేలుమంగ నే
త్రాంచలగర్వవీక్షణసుహాసముతో నినుఁ గోరి భ్రూలతన్
వంచినఁ దియ్యవిల్లు కడువంచు మరుండును వేం.... 45

ఉ. ఒప్పుగు తూఁగుటుయ్యెలల నూఁగుచు నీ వలమేలుమంగతో
నప్పుడు కౌఁగిట స్రతుల నాఁకటిపిల్లున నప్పళించుచున్
ఱెప్పలనవ్వుతో మనసుఱిచ్చలతో నఱగన్నులార్పుచున్
దెప్పలఁదేలు సౌఖ్య మిదె దేవరహస్యము వేం .... 46

ఉ. గీసినగోళ్ల చేఁ బసిఁడి కిన్నరకంపితముల్ కదల్చుచున్
రాసెడిగుబ్బచన్నులభరంబున నయ్యలమేలుమంగతో
మూసియు మూయ కన్ను లరమోడ్పుచు ఱెప్పలఁ దేలఁజే
యఁగా నాసల నీవు తన్మయము నందుట చిత్రము వేం.... 47

చ. దొరలిన మేనిగందపొడిధూళి వసంతము ఘర్మవారిపైఁ
జిఱిచినపువ్వుఁదేనెల వసంతము నీ కలమేలుమంగకున్
నెఱసి కరంగు చిత్తముల నీళ్ల వసంతము మీకు మీకు నీ
యొఱపులు నీప్రియంబులు మహోన్నతు లెట్టివొ వేం ... 48

ఉ. చక్క నిత్తల్లికిన్ నవరసంబుల వెల్లికిఁ బుష్పవల్లికిం
జక్కనిమోవిముత్తియపుజల్లికి శ్రీయలమేలుమంగకున్
జెక్కులు మించుటద్దములు చేతులు క్రొత్తమెఱుంగుఁదీగ లా
క్రిక్కిరిగుబ్బలే పసిఁడికిన్న రకాయలు వేం ...... 49

చ. *అరిసెలు నూనెబూరియలు నౌఁగులుఁ జక్కెరమండిగల్ వడల్,
బురుడలు పాలమండిగ లపూపముల య్యాల మేలుమంగ నీ
కరుదుగ విందువెట్టు పరమాన్నచయంబులు సూపకోటియున్,
నిరతి వినిర్మలాన్నములు నేతులసోనలు వేం..... 50

ఉ. కానిక లిచ్చె నీవిభుఁడు కౌఁగిటఁ బాన్పునఁ గమ్మవల్పుపూఁ
దేనెల ఘర్మబిందువుల దేహమునం దలమేలుమంగ నీ
వానగుమోముతో విభుని కంచుఁ దలిర్చినఁ గాని తన్మయం
బైనను బాయ దంచుఁ జెలు లందురు నీసతి వేం ..... 51

చ. పెనఁగకుమమ్మ ! చిమ్ము జళిపించిన చూపుల గర్వరేఖ రాఁ
జెనకకు మమ్మ ! లేఁజెమటచెక్కుల నోయలమేలుమంగ నీ
ఘనుఁడు కళావినోది రతికాంత విలాససహస్రమూర్తి వ
ద్దని పొలయల్క దీర్తురు లతాంగులు నీసతి వేం .... 52

---

*ఈ పద్యము ప్రబంధరత్నాకరమున నుదాహృతము

చ. కులుకకుమమ్మ చిమ్ముజిలుకుం గొనచూపుల బిత్తరంబుగా
నులుచకుమమ్మ బొమ్మముడి నూల్కొనఁగోపము లేఁతనవ్వు గా
సొలయకు మమ్మ కల్కి నునుసోఁగల నోయలమేలుమంగ నీ
చెలువున నంచు నెచ్చెలులు చేర్తురు నీసతి వేం.... 53

ఉ. చాఁగు బళా జగత్పతికి జాఁగు బళా జగదేకమాతకున్
చాఁగు బళా రమేశునకుఁ జాఁగు బళా యలమేలుమంగకున్
జాఁగు బళా యటంచుఁ గడుఁ జక్కని కాంతను వీథివీథిమీ
రేఁగఁగ నిత్తు రారతు లనేకవిధంబుల వేం.... 54

ఉ. చొచ్చితిఁ దల్లి నీమఱుఁగు సొంపుఁగ నీకరుణాకటాక్ష మె
ట్లిచ్చెదొ నాకు నేఁడు పరమేశ్వరి ! యోయలమేలుమంగ నీ
మచ్చిక నంచు నీతరుణి మన్నన నే నినుఁ గంటి నీకు నా
బచ్చెనమాట లేమిటికి బ్రాఁ తిదె చూడఁగ వేం.... 55

ఉ. ఎచ్చరికమ్మ పాదములు నిందిరసింధురయాన తమ్మిపూ
నెచ్చెలి క్రొత్తక్రొత్తపలునిగ్గులతో నలమేలుమంగ నీ
వచ్చిన దాఁక నీవిభుఁడు వంచిన మోమును నెత్తఁడంచు నీ
మచ్చిక యింతి నింతులు మమత్వము నెంతురు వేం... 56

చ. కనకపుఁబీఠి నెక్కి రతికాంతశరాకృతి నీవు వీథులం
జనునెడ నీదు చెంగటఁ బ్రసన్నతతో నలమేలుమంగ కాం
చననవకింకిణీరవము సన్నపుఁదాళగతిన్ రచింపఁగాఁ
గనుఁగవ మోడ్చి మోడ్చి రతిఁ గౌఁగిటఁ జేర్తువు వేం..... 57

చ. ఒఱపగుమీవిహారతతు లుప్పనబట్టెలు బిల్లటీపు ల
చ్చెరువుగ బల్లకోటులు ప్రసిద్ధిగ నయ్యలమేలుమంగకున్
మెఱుపులు ముచ్చటల్ రతులమ్రొక్కులుఁ దక్కులు వచ్చి వచ్చిమీ,
చిఱునగవుం బ్ర మోదములు చెక్కులనొక్కు లు వేం... 58

ఉ. చక్కెర బొమ్మ చెక్కులనె సానలు పట్టిన పువ్వుటమ్ములో
గ్రుక్కినజవ్వనంబు పెనుగుబ్బలో శ్రీయల మేలుమంగ నీ
వక్కునఁ జేర్చి పట్ట సకలాధిప సౌఖ్యము నీకు నబ్బెఁగా
కెక్కువ లంటు కందువల యింపుల సొంపుల వేం... 59

చ. పరిమళముం బ్రభావము శుభస్థితి నిత్యవిభూతి విభ్రమ
స్ఫురణము దివ్యవైభవము భోగము శ్రీయలమేలుమంగ నీ
యురమున నంచు సన్మునులు యోగిజనంబులు మెచ్చి మెచ్చి నీ,
వరవనితాశిరోమణి నవారణఁ గొల్తురు వేం.... 60

చ. కులికెడుపండుటామనులఁ గోయిలకూఁతల గుండె ఝల్లనన్
జెలువము గల్గు రాకలను జెంగట శ్రీయలమేలుమంగ కో
విలకలనాదకోటులచవిం బచరింపఁగ నెట్టు లోర్తువో
వలపులవార్ధిలోన ననివారణఁ దేలుచు వేం.... 61

చ. తొలఁకెడుకొప్పులో నెరులొ తుమ్మెదదాటులొ చూపువంపులో
గులుకులొ, మించివెన్నెలల గుంపులొ శ్రీయలమేలుమంగకున్,
బలుకులు పచ్చకప్పురపుఁ బల్కులు తావులె దివ్యగంధముల్,
పలుచనినవ్వులే విరులపాన్పులు నీకును వేం. 62

ఉ. అందము చూతు రప్పువడమై ఘను లాయలమేలుమంగ మో
మందము గాఁగఁ జూతువు ప్రియంబున మెల్లననీవటుండఁబో
యందఱి మోముటద్దములు నవ్వుల నవ్వుల గోటికొండలై
యందములోన నందములునై వెలుగొందుచు వేం ... 63

చ. తలఁచిన గుండె జల్లనును దల్లడమందెడు నేమిసేతు నా
చెలువుఁడు రాఁడటంచు లలసీనవి వో యమేలుమంగ నీ
తొలకరిమించు నెమ్మనముతొయ్యలిఁ జూడక యెట్టులోర్తువో
యలుగకు మన్న మాన విఁకనైనను నెన్నఁడు వేం... 64

ఉ. అయలమేలుమంగ కమలాననయుం గలుహార నేత్రియుం
బాయక తానయై వెలఁగుఁబద్మ హితాక్షముఁబంద్ర నేత్రముక్
సోయగలీల మించ నెటుచూచినఁ బొందిక నెద్ది నిద్ర నీ
కేయెడ మేల్కొనంగఁ దఱి యెయ్యది చూడఁగ వేం.... 65

చ. నెఱి నలమేలుమంగకును నీకును పద్మభవాండభాండమే
మెఱసిన బొమ్మరిల్లు తగుమేడలు మీఁదటిలోకముల్ ప్రభల్,
తెఱలఁగ మించు నయ్యినుఁడె దీపము గుజ్జనఁగూడు చంద్రుడే,
తొఱలిన దేవసంఘములె తొత్తులు బంట్లును వేంక. 66

చ. వడి నలమేలుమంగ నిడువాలికచూపునివాళి నీపయిక్
సుడిసిన తమ్మిరేకులంబ్రసూనశరంబులు గల్వరేకులక్
బడిబడి మీఁదమీఁద రసభావనగా దిగఁబోసినట్లు పో
పొడవగు పువ్వుఁజొంపముల పూజలు నీకును వేం.... 67

చ. నిను నలమేలుమంగ ఘననీరజపంక్తులు దాఁక నేసినన్
జనుఁగవ నొత్తినట్లు కెరజంబుల వాండ్లును నొత్తినట్లు ని
గ్గునఁ గనుదోయితామరలఁ గొంకక సారెకు నొత్తినట్లు మైఁ
జెనకి మరుండు బాణములు చిమ్మినయట్లగు వేం.... 68

చ. అపు డలమేలుమంగ పొలయల్కలు వద్దని వాఁటి చెప్పినన్
గుపటపుటల్క లల్లితివి గర్వితనంబునఁ గొంత కోరమే
రపమునఁ జాతుగా కలుక రాజసలీలల నింత దీఱునా
విపులవియోగతాపమున వేడుకకూటమి వేం.... 69

చ. ఇల నలమేలుమంగ నిను నేమని తిట్టునో యేకతంబునన్
గలికి మెఱుంగుడాలు తెలికన్నులజంకెన నద్దలింపుచున్!
బలుకులముద్దు లింపొలయ భారపుగుబ్బల దూర నెత్తుచున్
జలజల కొప్పుసంపెఁగలు జాజులు రాలఁగ వేం..... 70

చ. తగు నలమేలుమంగకును దన్మయమందెదునీకు మేనిలో
బగటులు బచ్చిమాటలను బచ్చెనయెచ్చరికల్ వివేకముల్
మొగముల లేఁతనవ్వులును మోవులనాటులుతమ్మితూటులున్
జగడపుఁబొందులున్ రతులసంపదవిందులు వేం .... 71

చ. సరి నలమేలుమంగకును జక్కనిమీకును మీకుమీకు లో
నరుదుగ నేకతస్ఫురణ నమ్ముడు వోయితి రొక్కరొక్కరున్
ఇరువురు నింక నేటితెలి వెక్కడినేరుపు లేట్సైరణల్
గిరపులపుచ్చె మేనఁ బులకింతలు వింతలు వేం.... 72

చ. ఒకయలమేలుమంగ మహిమోన్నతిఁ జిక్కితి యోగలీలచేఁ
జికురభరంబు జాఱ నలసిక్ నిఖిలోన్నతుఁ డంచు నీకృపక్
బ్రకటములైన కాంత....... యింతురు శీతల క్రియక్
మొకముల నిగ్గుదేఱఁగను ముచ్చటలాడుచు వేం.... 73

చ. నగ వలమేలుమంగకును నాట వవల్కాలు నీకు మాటలక్
బగ డలమేలుమంగకును బచ్చెనగర్వము నీకుఁ జూపులక్
జిగి యల మేలుమంగకును శ్రీమల వేడుక నీకు నిట్లపో
మిగిలిన మోహసంపదలు మీరును మీరును వేం..... 74

ఉ. ఈయలమేలుమంగ మణిహేమకటీరశనాకలాపముల్
రాయఁగ రాలుఁ బైఁడిపొడి రంతులు మీఱినవజ్రపుంబొడిక్
శ్రీయలరారుకొప్పునఁ బ్రసిద్ధిగ రాలెడు కమ్మపుప్పొడిక్
నీయనుఁగుంగపుంగిటికి నిచ్చె వసంతము వేం.... 75

ఉ. ఓయలమేలుమంగ యిది యొక్కటి పో జగదేక భర్తకుక్
బాయనినీకునుం గడమ ప్రాణము ప్రాణము నేకమాయె నీ
కాయము కాయముం గలసిఁ గౌఁగిటకాంక్ష యటంచు నీసతిక్
బ్రాయము నిండుజవ్వనముఁ బల్మఱు మెత్తురు వేం. 76

చ. ఇతఁ డలమేలుమంగ విభుఁ డీతఁడెపో కలశాబ్ధికన్యకుక్
సతతముఁ జిత్త మిచ్చిన రసజ్ఞుఁడు ప్రాజ్ఞుఁడు సర్వవైభవో
న్నతుఁడు రమాసతీ ప్రియుఁడు నందకశార్ఙధరుం డటంచు ని
న్నతివలు మెచ్చి మెచ్చి కొనియాడుదు రెప్పుడు వేం.... 77

ఉ. మాయలమేలుమంగ చలమా యలయించెద వెంతసేసినన్
దోయజగంధి నీకు మతితోడనె తక్కిన దల్కు నోపు నా
చేయఁగ నేర్పుచేఁత లివె చేయుదుగాక లతాంతసాయకుం
డీయెడఁ జేయు వేదన లకెన్నియుఁ దోడుగు వేం.... 78

చ. మతి నలమేలుమంగకును మంతనమాడెడు నీవిలాసముల్
తతిఁ దలపోఁతలై సురతతాండవసంభ్రమలీలలై సమం
చితసరసప్రసంగములు చిమ్మనిదొంతరలై ప్రియంబులై
వితతమనోజవిద్యల నవీనము లైనవి వేం..... 79

చ. కసిగలచూపు చిమ్ముదును కంకణహస్తము సాఁచి కుంచెచే
విసరను రమ్మనంగ వడి వెన్నెలమోమున ముద్దుగుల్కెడిన్
రసికున కంచుఁ జక్కనిపురంధ్రిని నీయలమేలుమంగతో
ముసిముసినవ్వు నవ్వుదురు ముచ్చటలాడుచు వేం... 80

ఉ. నాఁడలమేలుమంగ జననంబునకై కలశాబ్ధిఁద్రచ్చియా
మూఁడుజగంబులందును బ్రమోదము నించితి వట్ల నుండుచో
నాఁడుఁదనంపుబృంద ముదయంబును బొందఁగ నిత్యసంపదల్
నేఁ డిఁక నేమిటం గడమ నీకృప వారికి వేం.. 81

ఉ. ఈతరుణీమణీ విభునియిచ్చకుఁ జాలుతలంప నీయనా
యాతని మోహినీగజము యూవని కాయలమేలుమంగ నేఁ
డీతనువల్లి చక్కఁదనము .... .... ..... చెలువంబు చాలదా,
యీ తెలిమిం చటంచు నుతియింతురు నీసతి వేం.... 82

చ. మణులవెలుంగు దీపవనమాలికలై పొగడొందఁ గంకణ
క్వణనము మేఖలావళులఘంటలు శ్రీయలమేలుమంగకుఁ
బ్రణయవినోద సంపదకుఁ బాయక నీ కొనరించుపూజకై
ప్రణుతనుతప్రభావముల భాగ్యము లైనవి వేం.... 83

చ. కదిసినసేసము త్రైముల కంఠసరుల్ ఘనరత్న కంకణాం
గదరశనా... నికాయము శ్రీయలమేలుమంగకుఁ
బొదివి వివాహవేళ దిగఁ బోసినము తైపుఁ బ్రాల నందమై
ముదమగు నీకుఁ గన్నుఁగవ ముందఱ నెప్పుడు వేం.... 84

చ. నిగిడి ప యోధిఁ ద్రచ్చు నెడ నిర్జరసంఘము నిక్కి చూడఁగా
ధగధగ యంచు దిక్కుల నుదగ్రతటిల్లత లుల్లసిల్లఁగాఁ
దగ నుదయించి మించిన సుధాప్రతి మీయలమేలుమంగ నీ
మగువ యటంచు మెత్తురు సమస్తమునీంద్రులు వేం.... 85

చ. నడవకుమమ్మ పాదనలినంబులు గందెడి, మాట బెట్టుగా
నొడువకుమమ్మ, చెక్కునను నొక్కులతో నలమేలు మంగ నీ
వెడనగ కీమొగంబునకు వెన్నెలలాయె నటంచు నీసతిఁ
బడఁతులు మేలమాడుదురు పల్కుల తేనెల వేం.... 86

ఉ. బూతలబండ్లనే వలపుఁబుక్కిట నించితి వాఁడిగోళ్లనే
ఘాతలు గాఁగఁ జించితివి కాయముపై నలమేలుమంగ నీ
చేతిదె యంచు నీతరుణి చెంతలఁ దట్టపునుంగుఁగస్తురిఁ
జాతుదు రోలి నీదు పరిచారిక కాంతలు వేం.... 87

ఉ. పచ్చల సందిదండలును బాహుపురుల్ మణినూపురంబులున్
మచ్చరికంబులుం బసిఁడిమట్టెలమ్రోతలుఁ బెల్లు మ్రోయఁగా
నెచ్చెలు లోలిఁ గొల్వఁ దరుణీమణి శ్రీయలమేలుమంగ నీ
ముచ్చట దీర్పు నొక్కపరి ముందఱ నిల్చిన వేం.... 88

ఉ. ఏచిన పాతకంబులకు నన్నిటికి న్నిరవైనవాఁడ నేఁ
గాచినకష్టవృత్తి కరిగాఁపనె యోయలమేలుమంగ నీ
చూచుకృపానిరీక్షణమె చూచెద నంచును నీప్రియాంగనన్
బూచిన వాక్ప్రసూనములఁ బూజలు సేసెద వేం... 89

ఉ. యోగ్యతలేనికష్టుఁడ నయోగ్యుఁడ నన్నిటఁ జూడ గర్భని
ర్భాగ్యుడ నీకృపామతికిఁ బ్రాప్తుఁడ నోయలమేలుమంగ నా
భాగ్యము నీగృపాకరుణఁ బ్రాప్యము కావుమటంచు సారెనీ
భాగ్యవతీ శిరోమణినిఁ బ్రస్తుతిసేసెద వేం.... 90

చ. తుఱు మఱవీడెఁ బయ్యెదయుఁ దోడనె జాఱె మెఱుంగు తొప్పలన్,
బరవశభావ మేర్పడియెఁ బాయక నీ వలమేలు మంగ నీ,
వరునిఁ దలంచితో యనుచు వాసనమేనుల దేవ కామినుల్,
సరగున నీలతాంగి కుపచారము సేతురు వేం... 91

ఉ. రాజసలీల నన్నును గరంబునఁ బట్టకు చూప వేల నీ
తేజము నా కటంచు సుదతీమణి శ్రీయలమేలుమంగ ని
న్నీ జగదేకనాయకుని నింపొలయించుచు సారెసారెకున్
జాజులకొప్పువీడ సరసంబున వీచును వేం.... 92

ఉ. చక్కఁదనంబు రాశి నునుసానలన్ బట్టినపువ్వుటమ్ములోఁ
జక్కెర నించి చేసిన రసస్థితి శ్రీయలమేలుమంగ నీ

మక్కువఁ జిక్కి మాటలభ్రమం దగుల్లై కలవంత నిట్ల నీ
వక్కణఁ జేర్చఁగా నలరె నన్నువ కౌఁగిట వేం..... 93

ఉ. మానవతీశిరోమణికి మంజులవాణికి మోవితేనియల్
కానిక లిచ్చినాఁడ వట కౌఁగిట నాయలమేలుమంగకున్
మీనచకోరనేత్రి నిను మెచ్చి మదంబునఁ గౌఁగిలించి నీ
పానుపుమీఁది చేత లివి పచ్చితలంపులు వేం...... 94

చ. ధళధళ మించు కన్నుఁగవతమ్ముల మిమ్ములఁ జూపు చిమ్మినన్
గళవళమందకుండుదురె గ్రక్కున శ్రీయలమేలుమంగకున్
సళువుల నవ్వుఁ గొంత నునుసోనలగర్వముఁ గొంతనవ్వగా
కెలపులఁ గొంతకొంత పులకింతలు వింతలు వేం..... 95

ఉ. దర్పక రాజ్యసంపదలు తన్మయకోటులు రాగిలోకసం
తర్పణముల్ లతాధరసుధాపరిధానము లాననవ్రతుల్
కర్పురగంధసౌఖ్యములు గ్రక్కున శ్రీయలమేలుమంగకున్
మార్పడు దేహసంగతుల మర్మిపుఁజేతలు వేం ....... 96

ఉ. అంబర మెల్లఁ జంద్రమయ మైనటులామదనాంకముల్ మెయిన్
బంచిన నేడ వంచు సిరి పల్కిన నయ్యల మేలుమంగ పా
దంబుల యాన వెట్టితివి తమ్మియిగుళ్ళని నీకు బొంకులే
నెంబళమాయె నెవ్వరికిఁ జెల్లవు రంతులు వేం...... 97

చ. చెఱఁగులు మాపి క్రొవ్విరులు చిందెడు తేనెలు నాల్గువంకలన్
వఱదలువాఱె ఘర్మములు వాహినులై యలమేలుమంగతోఁ
గఱఁగుచు నీవు కౌఁగిట సుఖస్థితిఁ గూడుచు బంధుసంగతిన్
దెఱ దిగనేసి వేడుకలు తెప్పలఁ దేలఁగ వేం..... 98

ఉ. వాలికనేత్రపద్మములు వంచినయావదనంబు పద్మినీ
పాల జనింపనందుననె పద్మినియై యలమేలుమంగ గో
పాలక చక్రవర్తి నినుఁ బాయనికౌఁగిట భోగలీలఁ బాం
చాలునిఁ జేసి పుష్పశరశాస్త్రవిదగ్ధుని వేం..... 99

ఉ. అమ్మకుఁ దాళ్లపాకఘనుఁ డన్నఁడు పద్యశతంబుఁ జెప్పెఁగో
కొమ్మని వాక్ప్రసూనములఁ గూరిమితో నలమేలుమంగకున్
నెమ్మది నీవు చేకొని యనేకయుగంబులు బ్రహ్మకల్పముల్
సమ్మది మంది వర్ధిలను జవ్వన లీలల వేంకటేశ్వరా ! 100



# శ్రీస్తుతి

పరమ పుణ్యక్షేత్రం కాంచీపురవాసులైన అనంతసూరి తోతరాంబ పుణ్యదంపతులు సంతానార్థులై తిరుమల క్షేత్రం చేరుకొంటారు. వారి భక్తికి పరవశించిన శ్రీనివాసుడు తన ఆలయగంటను ఆ దివ్యదంపతుల కనుగ్రహిస్తాడు. ఆ విష్ణుఘంటావతారమే వేదాంతదేశికులు. వీరికి జన్మ నిచ్చిన తల్లిదండ్రులు పెట్టిన పేరు వేంకటనాథుడు. శ్రీరంగనాథుడు స్వయంగ వీరికి వేదాంతాచార్య బిరుదము నిచ్చినారట. విశిష్టాద్వైత ధర్మసూక్ష్మాలను విశదపరచిన ఈ మహాజ్ఞానిని 'కవితార్కిక సింహ', 'సర్వతంత్ర స్వతంత్ర', 'వేదాంత దేశిక' మొదలైన బిరుదాలతో పండితలోకం సత్కరించినది.

వేదాంతదేశికుల వారి అసంఖ్యాక సంస్కృత రచనల్లో 'శ్రీస్తుతి' ఒకటి. ఇందులో తొలి పదిశ్లోకాలలో లక్ష్మీ స్వరూప వర్ణన *(1–10)* తర్వాత నాలుగు శ్లోకాలలో లక్ష్మీ విగ్రహవర్ణన *(11–14)*; తర్వాతి ఐదు శ్లోకాలలో సకల పురుషార్థాల ననుగ్రహించే దేవతగ లక్ష్మీ వర్ణింపబడింది *(15–19)*; చివరి ఆరు శ్లోకాలలో లక్ష్మీదేవి శరణాగతి *(20–25)*

''అగ్రేభర్తుః (శ్లో సం. 13..) ఈ శ్లోకాన్ని ధ్యానంలో నిలుపుకొని శ్రీస్తుతిని పారాయణం చేస్తే కలి కాలుష్య నివృత్తి ఏర్పడుతుంది; సకల సౌభాగ్యాలు సమకూరి సార్వభౌమత్వం సిద్ధిస్తుంది.

మానాతీత ప్రథిత విభవాం మంగళం మంగళానాం
వక్షః పీఠీం మధు విజయినో భూషయంతీం స్వకాంత్యా
ప్రత్యక్షానుశ్రవిక మహిమ ప్రార్థినీనాం ప్రజానాం
శ్రేయో మూర్తిం శ్రియమశరణస్త్వాం శరణ్యాం ప్రపద్యే 1

ఆవిర్భావః కలశ జలధావధ్వరే వాపి యస్యాః
స్థానం యస్యాః సరసిజవనం విష్ణు వక్షస్స్థలం వా
భూమా యస్యా భువనమఖిలం దేవి దివ్యం పదం వా
స్తోక ప్రజ్ఞైరనవధి గుణా స్తూయసే సా కథం త్వం 2

స్తోతవ్యత్వం దిశతి భవతీ దేహిభిః స్తూయమానా
తామేవ త్వామనితర గతిః స్తోతుమాశంసమానః
సిద్ధారంభః సకలభువన శ్లాఘనీయో భవేయం
సేవాపేక్షా తవ చరణయోః శ్రేయసే కస్య నస్యాత్ 3

యత్సంకల్పాద్భవతి కమలే యత్ర దేహిన్యమీషాం
జన్మస్థేమ ప్రళయ రచనా జంగమాజంగమానాం
తత్ కల్యాణం కిమపి యమినామేక లక్ష్యం సమాధౌ
పూర్ణంతేజః స్ఫురతి భవతీ పాద లాక్షా రసాంకం 4

నిష్ప్రత్యూహ ప్రణయ ఘటితం దేవి నిత్యానపాయం
విష్ణుస్త్వం చేత్యనవధిగుణం ద్వంద్వ మన్యోన్య లక్ష్యం
శేషశ్చిత్తం విమల మనసాం మౌలయశ్చ శ్రుతీనాం
సంపద్యంతే విహరణ విధౌ యస్య శయ్యా విశేషః 5

ఉద్దేశ్యత్వం జనని భజతో రుజ్ఝితోపాధి గంధం
ప్రత్యగ్రూపే హవిషి యువయోరేక శేషిత్వ యోగాత్
పద్మే పత్యుస్తవ చ నిగమైర్నిత్యమన్విష్యమాణో
నావచ్ఛేదం భజతి మహిమా నర్తయన్ మానసం నః 6

పశ్యంతీషు శ్రుతిషు పరితః సూరి బృందేన సార్థం
మధ్యే కృత్య త్రిగుణ ఫలకం నిర్మిత స్థాన భేదం
విశ్వాధీశ ప్రణయిని సదా విభ్రమ ద్యూత వృత్తౌ
బ్రహ్మేశాద్యా దధతి యువయోరక్ష శార ప్రచారం 7

అస్యేశానా త్వమసి జగతః సంశ్రయంతీ ముకుందం
లక్ష్మీః పద్మా జలధితనయా విష్ణుపత్నీందిరేతి
యన్నామాని శ్రుతిపరిపణాన్యేవ మావర్తయంతో
నావర్తంతే దురిత పవన ప్రేరితే జన్మచక్రే 8

త్వామేవాహుః కతిచిదపరే త్వత్ప్రియం లోకనాథం
కిం తైరంతః కలహ మలినైః కించిదుత్తీర్య మగ్నైః
త్వత్సంప్రీత్యై విహరతి హరౌ సంముఖీనాం శ్రుతీనాం
భావారూఢౌ భగవతి యువాం దంపతీ దైవతం నః 9

ఆపన్నార్తి ప్రశమన విధౌ బద్ధదీక్షస్య విష్ణోః
ఆచఖ్యుస్త్వాం ప్రియసహచరీ మైకమత్యోపపన్నాం
ప్రాదుర్భావైరపి సమతనుః ప్రాధ్వమన్వీయసే త్వం
దూరోత్క్షిప్తైరివ మధురతా దుగ్ధరాశేస్తరంగైః 10

ధత్తే శోభాం హరి మరకతే తావకీ మూర్తిరాద్యా
తన్వీతుంగ స్తనభర నతా తప్త జాంబూనదాభా
యస్యాం గచ్ఛంత్యుదయ విలయైర్నిత్యమానంద సింధౌ
ఇచ్ఛా వేగోల్లసిత లహరీ విభ్రమం వ్యక్తయస్తే 11

ఆసంసారం వితత ముఖిలం వాఙ్మయం యద్విభూతిః
యద్భ్రూభంగాత్ కుసుమధనుషః కింకరో మేరు ధన్వా
యస్యాం నిత్యం నయనశతకైరేక లక్ష్యో మహేంద్రః
పద్మే తాసాం పరిణతిరసౌ భావలేశైస్త్వదీయైః 12

అగ్రే భర్తుః సరసిజమయే భద్రపీఠే నిషణ్ణాం
అంభోరాశే రధిగత సుధా సంప్లవాదుత్థితాం త్వాం
పుష్పాసార స్థగిత భువనైః పుష్కలావర్త కాద్యైః
క్లుప్తారంభాః కనకకలశై రభ్యషించన్ గజేంద్రాః 13

ఆలోక్య త్వామమృత సహజే విష్ణు వక్షస్థల స్థాం
శాపాక్రాంతాః శరణమగమన్ సావరోధాః సురేంద్రాః
లబ్ధ్వా భూయస్త్రిభువన మిదం లక్షితం త్వత్కటాక్షైః
సర్వాకార స్థిరసముదయాం సంపదం నిర్విశంతి 14

ఆర్తత్రాణ వ్రతిభిరమృతాసార నీలాంబువాహైః
అంభోజానా ముషసి మిషతామంతరంగైర పాంగైః
యస్యాం యస్యాం దిశి విహరతే దేవి దృష్టిస్త్వదీయా
తస్యాం తస్యా మహమహమికాం తన్వతే సంపదోఘాః 15

యోగారంభ త్వరిత మనసో యుష్మదైకాంత్య యుక్తం
ధర్మం ప్రాప్తుం ప్రథమమిహ యే ధారయంతే ధనాయాం
తేషాం భూమేర్ధనపతి గృహాదంబరాదంబుధేర్వా
ధారా నిర్యాంత్యధిక మధికం వాంఛితానాం వసూనాం 16
శ్రేయస్కామాః కమలనిలయే చిత్రమామ్నాయవాచాం
చూడాపీడం తవ పదయుగం చేతసా ధారయంతః
ఛత్రచ్ఛాయా సుభగ శిరస శ్చామరస్మేర పార్శ్వాః
శ్లాఘా శబ్దశ్రవణ ముదితాః స్రగ్విణః సంచరంతి 17
ఊరీకర్తుం కుశల మఖిలం జేతుమాదీనరాతీన్
దూరీకర్తుం దురితనివహం త్యక్తుమాద్యామవిద్యాం
అంబస్తంభా వధిక జనన గ్రామసీమాంతరేఖాం
ఆలంబంతే విమల మనసో విష్ణుకాంతే దయాం తే 18
జాతాకాంక్షా జనని యువయోరేక సేవాధికారే
మాయాలీఢం విభవ మఖిలం మన్యమానాస్తృణాయ
ప్రీతై విష్ణోస్తవ చ కృతినః ప్రీతిమంతో భజంతే
వేలాభంగ ప్రశమనఫలం వైదికంధర్మసేతుం 19
సేవే దేవి త్రిదశ మహిళా మౌళిమాలార్చితం తే
సిద్ధిక్షేత్రం శమితవిపదాం సంపదాం పాదపద్మం
యస్మిన్నీషన్నమిత శిరసో యాపయిత్వా శరీరం
వర్తిష్యంతే వితమసి పదే వాసుదేవస్యధన్యాః 20

సానుప్రాస ప్రకటితదయైః సాంద్రవాత్సల్య దిగ్ధైః
అంబస్నిగ్ధై రమృతలహరీ లబ్ధ సబ్రహ్మచర్యైః
ఘర్మే తాపత్రయ విరచితే గాఢతప్తం క్షణం మాం
ఆకించన్య గ్లపిత మనఘై రార్ద్రయేథాః కటాక్షైః 21

సంపద్యంతే భవభయతమీ భానవస్త్వత్ప్రసాదాత్
భావాస్సర్వే భగవతి హరౌ భక్తిముద్వేలయంతః
యాచే కిం త్వామహమిహ యతశ్శీతలోదార శీలా
భూయోభూయో దిశసి మహతాం మంగళానాం ప్రబంధాన్ 22

మాతాదేవి త్వమసి భగవాన్వాసుదేవః పితా మే
జాతస్సోహం జనని యువయోరేక లక్ష్యం దయాయాః
దత్తో యుష్మత్పరిజనతయా దేశికైరప్యతస్త్వం
కింతే భూయః ప్రియమితి కిలస్మేర వక్త్రావిభాసి 23

కల్యాణానా మవికలనిధిః కాపి కారుణ్యసీమా
నిత్యామోదా నిగమ వచసాం మౌళి మందారమాలా
సంపద్దివ్యా మధువిజయినః సన్నిధత్తాం సదా మే

సైషాదేవీ సకలభువన ప్రార్థనా కామధేనుః 24
ఉపచిత గురు భక్తే రుత్థితం వేంకటేశాత్
కలికలుష నివృత్త్యై కల్ప్యమానం ప్రజానాం
సరసిజ నిలయాయాః స్తోత్ర మేతత్పఠంతః
సకలకుశల సీమా సార్వభౌమా భవంతి 25
కవితార్కిక సింహాయ కల్యాణ గుణశాలినే
శ్రీమతే వేంకటేశాయ వేదాంతగురవే నమః



# శ్రీలక్ష్మీ గద్యమ్

శ్రీ వేంకటేశమహిషీ శ్రితకల్పవల్లీ
పద్మావతీ విజయతామిహపద్మహస్తా
శ్రీవేంకటాఖ్యధరణీభృదుపత్యకాయాం
యా శ్రీశుకస్యనగరే కమలాకరేభూత్ 1

భగవతి జయజయ పద్మావతి హే ||1|| భాగవతనికర బహుతరభయకర బహులోద్యమయమ సద్మాయతిహే ||2|| భవిజన భయనాశి భాగ్యపయోరాశి వేలాతిగ లోల విపులతరోల్లోల వీచిలీలాహే ||3|| పద్మజ భవయువతి ప్రముఖామరయువతి పరిచారక యువతి వితతి సరతి సతత విరచిత పరిచరణ చరణాంభోరుహే ||4|| అకుంఠ వైకుంఠ మహావిభూతి నాయకి ||5|| అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ||6|| శ్రీ వేంకటనాయకి ||7|| శ్రీమతి పద్మావతి ||8|| జయవిజయీభవ ||9|| (1)

క్షీరాంభోరాశిసారైః ప్రభవతి రుచిరైర్యత్స్వరూపీప్రదీపీ
శేషాణ్యేషామృజీషాణ్యా జనిషతస్సుధాకల్ప దేవాంగ నాద్యాః
యస్యాస్సింహాసనస్య ప్రవిలసతి సదాతోరణం వైజయంతీ
సీయం శ్రీవేంకటాద్రి ప్రభువరమహిషీ భాతుపద్మావతీ శ్రీః 2

జయజయజయ జగదీశ్వరకమలాపతి కరుణారసవరు

ణాలయవేలే ||1|| చరణాంబుజాశరణాగతజనతాగమవేలే ||2||
కించిదుదంచిత సుస్మిత భంజిత చంద్రకలామదసూచిత సంపద
విమలవిలోచన జితకమలానన సకృదవలోకన సజ్జన దుర్జన
భేదవిలోపన లీలాలోలే ||3|| శోభన శీలే ||4|| శుభ గుణమాలే||5||
సుందర భాలే ||6|| కుటిలనిరంతర కుంతలమాలే ||7|| మణివర
విరచిత మంజుల మాలే ||8|| పద్మసురభిగంధమార్దమకరంద
ఫలితాకృతి బంధపద్మినీ బాలే ||9|| అకుంఠ వైకుంఠ మహావిభూతి
నాయకి ||10|| అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ||11||
శ్రీవేంకటనాయకి ||12|| శ్రీమతి పద్మావతి ||13|| జయవిజయీభవ
||14|| (2)

శ్రీశైలానంత సూరేస్సుధమముపవనే చోరలీలాంచరంతీ
చాంపేయే తేనబద్ధా స్వపతిమవరయత్తస్యకన్యాసతీయా,
యస్యాః శ్రీశైల పూర్ణశ్శ్వశురతి చ హరేస్తాత భావం ప్రపన్నః
సేయం శ్రీవేంకటాద్రిప్రభువరమహిషీ భాతుపద్మావతీశ్రీః 3

సర్వీభవదతి గర్వీకృతగురుమేర్వీశ గిరిముఖోర్వీధరకుల దర్వీకర
దయితోర్వీధర శిఖరోర్వీఫణిపతి గుర్వీశ్వరకృత రామానుజ ముని
నామాంకిత బహుభూమాశ్రయసురధామాలయ వరనందనవన
సుందరతరానందమందిరానంత గురువనాంత కేలియుత నిభృ
తతర విహృతిరత లీలాచోర రాజకుమార నిజపతి స్వైరసహ విహార
సమయ నిభృతోషిత ఫణిపతి గురుభక్తిపాశ వశంవద నిగృహీతారామ
చంపక నిబద్ధే ||1|| భక్తజనావన బద్ధ శ్రద్ధే ||2|| భజనవిముఖ భవిజన

భగవదుపసదన సమయనిరీక్షణసంతతసన్నద్ధే ||3||
భాగధేయగురుభవ్యశేషగురుబాహుమూల ధృత బాలికా భూతే ||4||
శ్రీవేంకటనాథవరపరిగృహీతే ||5||శ్రీవేంకటనాథ తాత భూత
శ్రీశైలపూర్ణగురుగృహస్నుషాభూతే||6|| అకుంఠ వైకుంఠ మహావిభూతి
నాయకి ||7|| అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకి ||8|| శ్రీవేంకటనాయకి
||9|| శ్రీమతి పద్మావతి ||10|| జయవిజయీభవ ||11|| 3

శ్రీశైలే కేలికాలే మునిసముపగమే యాభయాత్ప్రాక్ ప్రయాతా
త్స్వాహోపత్యకాయాం తదను శుకపురే పద్మకాసారమధ్యే,
ప్రాదుర్భూతా ఽరవిందే వికచదలచయే పత్యురుగ్రైస్తపోభిః
సేయం శ్రీ వేంకటాద్రిప్రభువరమహిషీ భాతుపద్మావతీశ్రీః 4

భద్రే ||1|| భక్తజనావన నిర్నిద్రే ||2|| భగవద్దక్షిణవక్షో లక్షణ లాక్షా లక్షిత మృదుపదముద్రే ||3|| భంజిత భవ్య నవ్య దరదలిత దలమృదుల కోకనదమద విలసదధరోర్ధ్వ విన్యాస సవ్యాపసవ్య కరవిరాజదనితర శరణ భక్తగణనిజ చరణ శరణీకరణాభయ వితరణనిపుణనిరూపణ నిర్నిద్ర ముద్రే ||4|| ఉల్లసదూర్ధ్వ తరాపరకరశిఖర యుగల శేఖర నిజమంజిమ

మదభంజన కుశలవదన విధుమండల విలోకన విదీర్ణహృదయతా విభ్రమ ధరదరవిదలిత దలకోమల కమల ముకుల యుగల నిర్గల వినిర్గల త్కాంతి సముద్రే ||5|| శ్రీ వేంకట శిఖర సహమహిషీ నికర కాంతలీలావసర సంగతమునినికర సముదిత బహులతర భయలసదపసార కేలి బహుమాన్యే ||6|| శ్రీశైలాధీశరచిత దినాధీ శబింబరమాధీశ విషయ తపోజన్యే ||7|| శ్రీశైలా సన్న శుకపురీ సంపన్న పద్మసర ఉత్పన్నపద్మినీ కన్యే ||8|| పద్మసరోవర్య రచిత మహోశ్చర్య ఘోరతపశ్చర్య శ్రీ కమునిధుర్య కామిత వదాన్యే ||9|| మానవకర్మజాల

దుర్మల మర్మ నిర్మూలన లబ్ధవర్ణ నిజసలిలజ వర్ణ నిర్జిత దుర్వర్ణ వజ్రస్ఫటిక సవర్ణ సలిల సంపూర్ణ సువర్ణ ముఖరీ సైకత సంజాత సంతత మకరంద బిందు సందోహ నిష్యంద సందానితామందానందమిలిందవృంద మధుర తర ఝుంకారరవ రుచిర సంతత సంఫుల్ల మల్లీ మాలతీ ప్రముఖ వ్రతతి వితతి కుంద కురబక మరుబక దమన కాది గుల్మకుసుమ మహిమ ఘుమ ఘుమిత సర్వదిఙ్ముఖ సర్వతోముఖ మహనీయామంద మాకంద విరల నారికేల నిరవధిక ప్రముఖ ప్రముఖ తరునికరవీథి రమణీయ విపులతటో ద్యాన విహారిణీ||10|| మంజులతర మణిహారిణీ ||11|| మహనీయతర మణిజిత తరణి ముకుట మనోహారిణీ ||12|| మంథర తర సుందరగతిమత్తమరాళ యువతి సుగతి మదాపహారిణీ. || 13 || కలకంఠ యువాకుంఠ కంఠనాదకలవ్యాహారిణీ అకుంఠవైకుంఠ మహావిభూతి నాయకి || 5 || అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి || 6 || శ్రీవేంకట నాయకి || 7 || శ్రీమతిపద్మావతి || 8 || జయవిజయీభవ || 9 ||

యాం లావణ్యనదీం వదంతి కవయః శ్రీమాధవాంభోనిధిం
గచ్ఛంతీం స్వవశంగతాంశ్చ తరసా జంతూన్నయంతీమపి,
యస్యా మానన నేత్రహస్తచరణాద్యంగాని భూషారుచీ
రంభోజాన్యమలోజ్జ్వలం చ సలిలం సాభాతు పద్మావతీ || 5

అంభోరుహవాసిని || 1 || అంభోరుహాసన ప్రముఖాఖిల భూతాను శాసిని || 2 || అనవరతాత్మనాథ వక్షస్సింహాసనాధ్యాసిని || 3 || అంఘ్రియుగావతార పథ సంతత సంగాహమాన ఘోరతరాభంగుర సంసార ఘర్మసంతప్త మనుజ సంతాపనాశిని || 4 || బహుల కుంతల వదనమండల పాణిపల్లవ రుచిరలోచన సుభగకంధరా బాహువల్లికా జఘన నితంబ మండలమయ వితతశైవాల

సంఫుల్లకమలకువలయ కంబుక మాలినీ నాలోత్తుంగ విపులపులిన శోభిని ॥ 5 ॥ మాధవ మహార్ణవ గాహిని ॥ 6 ॥ మహితలావణ్యామహా వాహిని ॥ 7 ॥ ముఖచంద్ర సముద్యత భాలతల విరాజమానకిం చిదుదంచిత సూక్ష్మాగ్ర కస్తూరీ తిలక శూలసముద్భూత భీతివిశీర్ణ సముజ్జిత సమ్ముఖభాగపరిసరయుగల సరభస విస్ఫురత తిమిర నికర సందోహసందాయిససీమంత కుంతల కాంతే ॥ 8 ॥ స్ఫటికమణీమయ కందర్ప ॥ 8 ॥ దర్పణ సందేహసందోహ సకల జనసమ్మోహిఫల ఫలవిమల లావణ్యా లలిత సతతముదితముదిత ముఖమండలే ॥ 9 ॥ మహిత ప్రదిమ మహిమ మందహాసాసహిష్ణు తదుదయ సముదిత్తక్షోదీర్ణారుణవర్ణ విభ్రమదవిడంబిత పరిణత బింబ విద్రుమ విలసదోష్ఠయుగలే ॥ 10 ॥ పరిహసిత దరహసిత కోకనద కుందరద మంథరతరోద్గత్వరవిస్ఫుత్వరకాంతివీచి కమనీయామందమందహాస సదనవదనే ॥11॥ సముజ్జ్వలతరమణి తర్జిత తరణి తాటంక నిరాటంక కందలిత కాంతిపూరకరంబిత కర్ణ శష్కులీవలయే ॥12॥ బహిరుపగత స్ఫురణాధిగతాంతరంగణ భూషణగణవదన కోశసదన స్ఫటికమణీమయభిత్తి శంకాంకురణ ఛణప్రతి ఫలిత కర్ణపూరకర్ణావతంస తాటంకకుండల మండన నిగనిగాయమాన విమలకపోలమండలే ॥13॥ నిజభ్రుకుటీ భటీభూతత్ర్యక్షాష్టాక్షద్వాదశాక్ష సహస్రాక్ష ప్రభృతి సర్వసుపర్వ శోభన భ్రూమండలే ॥14॥ నిటలఫలకమృగమదతి లకచ్ఛలవిలోకకలోకవిలోచన దోషవిరచిత విదలనవదనవిధుమండలవిగలితనాసికా ప్రణాలికానిగూఢ నిష్ప్ర తనాసాగ్ర స్థూలముక్తాఫలచ్ఛలాభివ్యక్తవదనబలనిలీనకంఠనాలికాంతః ప్రవృత్తగ్రీవామధ్యోచ్ఛభాగకృతవిభాగగ్రీవాగర్తవినిష్ప్రుతపృథులవిలస దురోజ శైలయుగలనిర్ఝరఝరీభూత గంభీరనాభిహ్రదావగాఢవిలీన దీర్ఘతర పృథులసుధాధారా ప్రవాహయుగల విభ్రమాధార విస్పష్టవీక్ష్యమాణ విశుద్ధ

స్థూల ముక్తాఫలమాల విద్యోతితదిగంతరే ||15|| సకలాభరణకలా విలాసకృత జంగమ చిరస్థాయిసౌదామనీ శంకాంకురే ||16|| కనకరశనాకింకిణీ కలనాదిని ||17|| నిజజనతాగుణ నిజపతినికటనివేదిని ||18|| నిఖిలజనామోదిని నిజపతిసమ్మోదిని ||20||మంథరతరమేహి ||21|| మందమిమమవేహి ||22|| మయిమన ఆధేహి ||23|| మమశుభమపధేహి ||24|| మంగలమయిభాహి||25|| అకుంఠవైకుంఠమహావిభూతి నాయకి ||26|| అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి ||27|| శ్రీవేంకటనాయకి ||28|| శ్రీమతిపద్మావతి ||29|| జయవిజయీభవ||30||

**(5)**

జీయాచ్ఛ్రీ వేంకటాద్రి ప్రభువరమహిషీ నామపద్మావతీశ్రీ
ర్ధీయాచ్చాస్యాః కటాక్షామృతరసరసికో వేంకటాద్రేరధీశః |
జీయాచ్ఛ్రీ వైష్ణవాలీ హతకుమతకథావీక్షణైరేతదీయై
ర్ధీయాచ్చ శ్రీ శుకర్షైః పురమనవరతం సర్వసంపత్సమృద్ధమ్ || 6 ||

శ్రీరంగసూరిణేదం శ్రీ శైలానంతసూరివంశ్యేన |
భక్త్యారచితం గద్యం లక్ష్మీః పద్మావతీ సమాదత్తామ్ ||

|| శ్రీలక్ష్మీ గద్యం సమ్పూర్ణమ్ ||





# తిరుమల శ్రీనివాసుని అభిషేకం

కంటి శుక్రవారము గడియ లేడింట
అంటి అలమేల్మంగ అండ నుండే స్వామిని || పల్లవి||

సొమ్ములన్నీ కడఁబెట్టి సొంపుతో గోణముగట్టి
కమ్మని కదంబము కప్పు పన్నీరు
చెమ్మతోన వేష్టువలు రొమ్ము తలమొలచుట్టి
తుమ్మెద మై చాయతోన నెమ్మదినుండే స్వామిని || కంటి ||

పచ్చకప్పురమె నూఱి పసిండి గిన్నెల నించి
తెచ్చి శిరసాదిగ దిగనలఁది
అచ్చెరపడి చూడ అందరి కన్నుల కింపై
నిచ్చమల్లె పూవు వలె నిటు తానుండే స్వామిని || కంటి ||

తట్టు పునుఁగె కూరిచి చట్టలు చేరిచి నిప్పు
పట్టి కరఁగించి వెండి పళ్యాల నించి
దట్టముగ మేనునిండ పట్టించి దిద్ది
బిట్టు వేడుక మురియుచుండే బిత్తరి స్వామిని || కంటి ||

# అలమేలుమంగ దివ్యనృత్యపు పాట

అలరులు గురియఁగ నాడె నదే
అలకలఁ గులుకుల నలమేలు మంగ || పల్లవి||

అరివిరి సొబగుల నతివలు మెచ్చఁగ
అరతెర మరుగున నాడె నదే
వరుసగ పూర్వదువాళపు తిరుపుల
హరిఁగరిగింపుచు నలమేలుమంగ || అలరులు ||

మట్టపు మలపుల మట్టెల కెలపుల
తట్టెడి నడపుల దాటె నదే
పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిటు చిమ్ముచు నలమేలుమంగ || అలరులు ||

చిందుల పాటల శిరిపాల యాటల
అందెల మ్రోతల నాడె నదే
కందువ తిరువెంకటపతి మెచ్చఁగ
అందపు తిరుపుల నలమేలుమంగ. || అలరులు ||

# వెన్నెల బొమ్మ

విచ్చేయవమ్మా వెన్నెల బొమ్మా
మచ్చిక మరుని డాక మగువ నీరాక || పల్లవి||

పంచల పసిండి నిగ్గు పచ్చిదేరే సిగ్గు
వంచన వలపు తీపు వాలుక చూపు
కంచపుఁ బాల కూడు కాఁకల నీవాడు
మంచపు నీ తలఁబ్రాలు మట్టెల పాదాలు || విచ్చేయ||

కోవిల కొసరుఁబాట కొమ్మరో మాట
తావుల చెంగావి నీ తళుకు మోవి
గోవజవ్వాది కరంగు గుబ్బల నీ మెఱుఁగు
భావజు దాడి రొదలు పాదపు నీకదలు || విచ్చేయ||

ముద్దుల నీ నగవు చిమ్ముల రతి బిగువు
అద్దలింపుఁగసరు మోహంపుఁగొసరు
గద్దరి నీ యలపు వెంకటపతి తలఁపు
అద్దపు నీ మోము మోహన రతిసాము. || విచ్చేయ||

# మెఱుఁగుబోఁడి

మెఱుఁగుఁ జెక్కుల అలమేలుమంగా
తరి తోడి రతులను దైవారవమ్మా || పల్లవి ||

చనవులు నీకిచ్చి చక్కని వదన మెత్తి
పెనఁగీ నాతఁడు విన్నుఁబ్రేమ తోడను
కనువిచ్చి చూడవమ్మ కందువల నవ్వవమ్మ
మనసిచ్చి యాతనితో మాటలాడవమ్మా || మెఱుఁగు ||

పొందులు నీతో నెరపి పూఁచి నీపైఁజేయి వేసి
చిందీ నీపై నతఁడు చెఱుఁజెమట
విందుల మోవియ్యవమ్మ వేడుకలు చూపవమ్మ
అందుకొని ఆకు మడి చాతని కీవమ్మా || మెఱుఁగు ||

గక్కునను గాఁగిలించి కరుణ నీపై నించి
ఇక్కువఁ గూడె శ్రీ వేంకటేశుఁడు నిన్ను
వక్కణ లడుగవమ్మ వన్నెలెల్లాఁ జూపవమ్మ
నిక్కుచు నురము మీఁద నిండుకొనవమ్మా || మెఱుఁగు ||

# ఆరితేరిన అలమేలుమంగ

మెఱుఁగు వంటిది యలమేలుమంగ
అఱిముఱి నవ్వీని అలమేలుమంగ || పల్లవి ||

పలచని యెలుఁగునఁ బాడీ నీ మీఁది పాట
మెలుపుఁ గూరిమి నలమేలుమంగ
చెలులతో నీ సుద్ది చెప్పి చెప్పి కరఁగీని
అలయుచు సొలయుచు నలమేలుమంగ || మెఱుఁగు ||

యీడుగా నీ రాకకు నెదురెదురు చూచీ
మేడ మీఁద నుండి యలమేలుమంగ
వాడు మోముతో నీపై వలపు చల్లిచల్లి
ఆడీ నాట్యము సారె నలమేలుమంగ || మెఱుఁగు ||

పేరుకొని పిలిచీని ప్రియములు చెప్పిచెప్పి
మేరమీర నిన్ను నలమేలుమంగ
యీరీతి శ్రీ వేంకటేశ నిన్నుఁగూడె నేఁడు
ఆరితేరె నన్నిటాను అలమేలుమంగ || మెఱుఁగు ||

# మేలుకోరే అలమేలుమంగ

మిక్కిలి మేలుది అలమేలుమంగ
అక్కరతో నిన్నుఁజూచీ నలమేలుమంగ ॥ పల్లవి ॥

కొచ్చి కొచ్చి యాలాపించి కూరిమితోఁ బాడఁగాను
మెచ్చీ నిన్ను నిదె యలమేలుమంగ
నెచ్చెలుల తోడనెల్లా నీ గుణాలు సారెసారె
అచ్చలాన నాడుకొనీ నలమేలుమంగ ॥ మిక్కిలి॥

వాడలవాడల నీవు వయ్యాళిఁ దోలఁగాను
మేడలెక్కి చూచీ నలమేలుమంగ
వీడెము చేతఁబట్టుక వెసనీవు పిలువఁగా
ఆడ నుండి వచ్చె నీడ కలమేలుమంగ ॥ మిక్కిలి ॥

యీలీల శ్రీ వేంకటేశ ఇంత చన వియ్యఁగాను
మేలములాడీ నలమేలుమంగ
యేలిన నీ రతులను ఇదె తన నేరుపెల్లా
ఆలోచనలు సేసీ నలమేలుమంగ ॥ మిక్కిలి॥

# అభినవరూపం

అలమేలుమంగ నీ వభినవ రూపము
జలజాక్షు కన్నులకు చవులిచ్చేవమ్మా || పల్లవి ||

గరుడాచలాధీశు ఘన వక్షమున నుండి
పరమానంద సంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని
హరుషించఁగఁ జేసితిఁగదమ్మా || అలమేలు ||

శశి కిరణములకు చలువల చూపులు
విశదముగా మీఁద వెదచల్లుచు
రసికత పెంపునఁ గరఁగించి యెప్పుడు నీ
వశము చేసుకొంటి వల్లభు నోయమ్మా || అలమేలు ||

రట్టడి శ్రీ వేంకట రాయనికి నీవు
పట్టపు రాణివై పరఁగుచు
వట్టి మాఁకు లిగిరించు వలపు మాటల విభు
జట్టిగొని వురమున సతమైతివమ్మా || అలమేలు ||

# హరిపట్టపురాణి

పరమాత్ముఁడైన హరి పట్టపు రాణివి
ధర మమ్ము విచారించఁదగు నీకు నమ్మా || పల్లవి ||

కమలజుఁ గన్న తల్లి కామునిఁగన్న తల్లి
అమరులఁగన్న తల్లి ఆదిమలక్ష్మి
విమలపు నీపతికి విన్నపము సేసి మమ్ము
నెమకి యేలితి దయ నీకే తగునమ్మా || పర ||

కామధేను తోఁబుట్టుగ కల్పకము తోఁబుట్టుగ
దోమటి చల్లని చంద్రు తోఁబుట్టుగ
నీ మగని పంపునను నిజసిరు లిచ్చితివి
నేమపు వితరణము నీకే తగునమ్మా || పర ||

పాలజలధి కన్యవు పద్మాసనివి నీవు
పాలఁబండే శ్రీ వేంకటపతి దేవివి
యేలిన యితని బంట్ల కిహ పరాలిచ్చి మా
పాలఁ గలిగితివి సంబంధము మేలమ్మా || పర ||

# కులుకక నడవరో

కులుకక నడవరో కొమ్మలాలా
జలజల రాలీని జాజులు మాయమ్మకు ॥ పల్లవి॥

ఒయ్యనే మేను గదలీ నొప్పుగా నడవరో
గయ్యాళి శ్రీపాద తాఁకు కాంతలాలా
పయ్యెద చెఱఁగు జారీ భారపు గుబ్బల మీఁద
అయ్యో చెమరించె మాయమ్మకు నెన్నుదురు ॥ కులుక॥

చల్లెడి గందవొడి మైజారీ నిలువరో
పల్లకి వట్టిన ముద్దుఁ బణతులాల
మొల్లమైన కుందనపు ముత్యాల కుచ్చులదర
గల్లనుచుఁ గంకణాలు గదలీ మాయమ్మకు ॥ కులుక॥

జమళి ముత్యాల తోడి చమ్మాళిగ లిడరో
రమణికి మణుల నారతు లెత్తరో
అమరించి కౌఁగిట నలమేలుమంగ నిదె
సమకూడె వేంకటేశ్వరుఁడు మాయమ్మకు ॥ కులుక॥

# గంభీర గతులు

వచ్చెను అలమేలుమంగ యీ
పచ్చల కడియాల పణతి చెలంగా || పల్లవి ||

బంగరు చేదివిటీలు పూని
శృంగారవతులు వేవేలు రాఁగ
రంగైన వింజామరలు వీవ
మాంగళ్యలీల సొంపగు జవరాలు || వచ్చెను ||

పలుకులఁ దేనియ లొలుకఁ జెంతఁ
జిలుకలు కలకల పలుక రవల
గిలుకు పావలు ముద్దు గులుక మేటి
కలికి చూపుల మొనలు తళుకని చిలుక || వచ్చెను ||

రంభాది సతులెల్లఁ జేరి యెదుట
గంభీర గతులను మీఱ నటనా
రంభములను మేలుకోరి కొలువ
సంభోజాక్షుఁడౌ వేంకటేశు నొయ్యారి || వచ్చెను ||

# చక్కనితల్లి

చక్కని తల్లికి చాంగు భళా తన
చక్కెర మోవికి చాంగు భళా ॥ పల్లవి॥

కులికెడి మురిపెపు కుమ్మరింపు తన
సళుపు జూపులకు చాంగు భళా
పలుకుల సొలపుల బతితోఁ గసరెడి
చలముల యలుకకు చాంగు భళా ॥ చక్కని॥

కిన్నెరతో పతి కెలన నిలుచు తన
చన్ను మెఱుఁగులకు చాంగు భళా
ఉన్నతిఁ బతిపై నొరగి నిలుచు తన
సన్నపు నడిమికి చాంగు భళా ॥ చక్కని॥

జందెపు ముత్యపు సరుల హారముల
చందన గంధికి చాంగు భళా
విందయి వెంకట విభుఁబెనఁచిన తన
సంది దండలకు చాంగు భళా ॥ చక్కని॥

# ఆమని సొబగులు

ఏమని పొగడుదుమే యిఁక నిన్నును
ఆమని సొబగుల అలమేల్మంగ ॥ పల్లవి ॥

తెలిఁగన్నుల నీ తేటలే కదవే
వెలయఁగ విభునికి వెన్నెలలు
పులకల మొలకల పొదులివి గదవే
పలుమరుఁ బువ్వుల పానుపులు ॥ ఏమని ॥

తియ్యని నీమోవి తేనెలే గదవే
వియ్యపు రమణుని విందు లివి
ముయ్యక మూసిన మొలక నవ్వుగదే
నెయ్యపుఁగప్రపు నెరిబాగాలు ॥ ఏమని ॥

కైవసమగు నీ కౌఁగిలే గదవే
శ్రీ వేంకటేశ్వరు సిరినగరు
తావుకొన్న మీ తమకములే కదే
కావించిన మీ కల్యాణములు ॥ ఏమని ॥

# కప్పురతావి

చేరి వచ్చెను అలమేలుమంగ
జిలుగు పయ్యెద జారగ || పల్లవి ||

గారవమ్మున వేంకటపతి పడకిల్లు
తీరని ప్రేమతో తిరిగి జూచుకొంటూ || అను పల్లవి ||

ముడిపూలు రాలగ ముంగురుల శ్యామ
విడెము కప్పుర తావి వెదచల్లగ
ఒడలు వాడుదేర ఒంటికట్టుతోను
పడతి రవల గిల్కు పావల మెట్లతో || చేరి ||

నికరంపు జవ్వాజి నిగ్గుల కస్తూరి
యగరు కుంకుమగంధ మందుకొని
మగువ మోము నిదుర మబ్బుతేరగాను
నొగిలిన కెమ్మోవి నొక్కుల తోడను. || చేరి ||

# వీణ వాయించే అలమేలుమంగ

వీణ వాయించెనే అలమేలుమంగమ్మ
వేణుగాన విలోలుఁడైన వేంకటేశుల యొద్ద ॥ పల్లవి ॥

కురులు మెల్లన జాఱఁగ సన్న జాజి
విరులు జల్లన రాలఁగ
కరకంకణంబులు ఘల్లని మ్రోయఁగ
మరుమైన వజ్రాల మురుగు తూలాడఁగ ॥ వీణ ॥

సందిటి దండలు కదలఁగా నాణీముత్యాల
సరులుయ్యాల లూఁగఁగా
నందమై పాలిండ్ల నలఁదిన కుంకుమ
గందము చెమటచేఁ గరఁగి ఘుమఘుమనగా ॥ వీణ ॥

ఘన నయములు మెరయఁగా వింతరాగ
మును ముద్దులు గులుకఁగా
ఘననిభవేణి జంత్రగాత్రము మొరయఁగా
విని‌డి శ్రీ వేంకటేశుల వీనుల విందుగా ॥ వీణ ॥

# పలుకుతేనెలతల్లి

పలుకుఁదేనెల తల్లి పవళించెను
కలికి తనముల విభునిఁ గలసినది గాన ॥ పల్లవి ॥

నిగనిగని మోముపై నెరులు గెలఁకులఁజెదర
పగలైన దాఁకఁ జెలి పవళించెను
తెగని పరిణతులతో తెల్లవారిన దాఁక
జగదేకపతి మనసు జట్టిగొనెఁగాన ॥ పలుకు ॥

కొంగు జారిన మెఱుఁగు గుబ్బలొలయఁగఁదరుణి
బంగారు మేడపైఁ బవళించెను
చెంగలువ కనుఁగొనల సింగారములుఁ దొలఁక
అంగజ గురుని తోడ నలసినదిగాన ॥ పలుకు ॥

మురిపెంపు నటనతో ముత్యాల మలఁగుపై
పరవశంబునఁ దరుణి పవళించెను
తిరువేంకటాచలాధిపుని కౌఁగిటఁ గలసి
అరవిరై నునుజెమట నంటినదిగాన. ॥ పలుకు ॥



తిరుచానూరు పంచమి తీర్థ ముక్కోటి తిరుమంజనం